

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శనివారం, 20 డిసెంబర్ 2025

పేజీలు 8




# 31 దోపిడీకి రంగం సిద్ధం!




- నగర ప్రముఖులే టార్గెట్ గా భో " బిజినెస్ కు ప్రణాళికలు
- కప్పేసిన పలువురు అధికారులు
- 31 సంబరాలంటూ సోషల్ మీడియాలో ఫుల్ పబ్లిసిటీ
- డబ్బిస్తే మత్తుతో పాటు అన్ని అందిస్తామన్నట్లు లోలోనా ప్రచారాలు
- హార్మోనిలో ఆ రవి క్యారెక్టర్ చూసుకోండంటున్న ఆకాశరామన్నలు
- 31 హా సెలబ్రేషన్ జిల్లా ఎస్పీ స్పందన పై సర్వత్రా ఆసక్తి



అదిరిందయ్యా రవి నీ భో "ఆలోచన. ఒక దెబ్బకు రెండు పిట్టలు అంటారే అదే నీవు ఆలోచిస్తున్న విషయం మేము ప్రజలకు వివరిస్తాములే. గతంలో నీవు ఏం చేసేవాడివో అది అందరికీ తెలిసిందే. ఎంతవారు కానీ కాంతదాసులే, మందు, విహారయాత్ర ఇస్తామంటే వద్దనే వారు ఎంతమంది. అదే అదే మీ ఆలోచన సూపర్ అప్పో. ప్రజలకు సేవ చేసే పాలకులను, విధులే దైవంగా భావించి పనిచేసుకునే అధికారులను సైతం నీ హా " పాపంలో పాలుపంచుకునేలా చేస్తివే. మిక్స్ భూమి(08)తో అటు వారికి ఇటు వీరికి ఎరవేసి ఎంచక్కా అక్రమంగా సంపాదించుకున్న నల్లధనాన్ని హా సిటీలో నిక్షిప్తం చేసేలా మీ సహకారం మాటల్లో చెప్పలేము.

- నో పర్మిషన్.. చేస్తే దిక్కెవరు?
- ముందువైపు 10వేలు వెనుకైతే వేయి

నల్లధనం హా' సిటీలో జ'మేసి ఐటీ కన్ను

అనంతపురం, మేజర్ న్యూస్

03



నియోజకవర్గంపై
# అభాండాలు వేయడం సబబు కాదు

- పొత్తు ధర్మం పాటిస్తున్నాను
- కాబట్టి సంవయనం పాటిస్తున్నాను
- కాపు వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కాలవ సీరియస్ రియాక్షన్
- రాయదుర్గం అభివృద్ధి లక్ష్యంగా బతుకుతున్న
- ఇష్టం వచ్చినట్లు ఇంకోసారి నాపై వ్యాఖ్యలు పునరావృతం అయితే జీవిత కాలం గుర్తుపెట్టుకునేలా చేస్తా
- మాజీ ఎమ్మెల్యే కాపుపై కాలవ ఫైర్

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన చిరకాల కోరిక పెట్టుకుని బతుకుతున్న అనీ ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు.. శుక్రవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ సందర్భంగా గత మూడు నాలుగు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి విలేకరులు సమావేశంలో రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీనివాసులు పై మాట్లాడిన భాష, కొన్ని వ్యాఖ్యలు చేసిన విషయాలు పై ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం హీరేహాళ్ మండల కేంద్రంలో స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి ఖండించారు.. సందర్భంగా కాపుపై కాల్వ మాట్లాడుతూ...

మిగతా 2లో

# కౌన్సిలర్లకు అభివృద్ధి అవసరం లేదా..?



పుట్టపర్తి పురపాలక సంఘంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లకు పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి అవసరం లేదా అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రశ్నించారు. గురువారం మధ్యాహ్నం పుట్టపర్తి పురపాలక సంఘం అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీకి చెందిన ఆరు మంది కౌన్సిలర్లు మాత్రమే హాజరు కావడంతో సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర కౌన్సిలర్ల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

02

- చైర్మన్ సంతకం చేసి వెళ్ళిపోతే ఎలా..!
- ఎమ్మెల్యే పల్లె సింధూర..
- టిడిపి కౌన్సిలర్లతో అత్యవసర సమావేశం నిర్వహణ



# దీర్ఘకాలిక సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..

- బాల వెంకటాపురం గ్రామంలో ప్రజాదర్బార్‌లో అనేక సమస్యలు తెలుసుకున్నాం...
- నాలుగు నెలల్లో రెండు రూములు, బోరు కిచెన్ షెడ్ ఏర్పాటు చేస్తాం...
- మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యంత ప్రాధాన్యత చేస్తున్నారు...
- తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి...
- 2.40 కోట్లతో నూతన సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు కొత్తవి ఏర్పాటు చేస్తాం...
- ఆలయానికి 50వేల రూపాయలు అందించిన ఎమ్మెల్యే..
- ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పిస్తాం...
- రాష్ట్రంలో తిమ్మసముద్రం పేరు వినపడుతుంది.- ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని దీర్ఘకాలిక సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణ్ దుర్గం రూరల్ పరిధిలోని బాల వెంకటాపురం గ్రామంలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజాదర్బార్ కార్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ..

04

## నియోజకవర్గంపై అభాండాలు వేయడం సబబు కాదు

▸▸ మొదటి పేజీ తరువాయి

గత ఒకటిన్నర సంవత్సరం మేర అయినప్పటికీ కాపు రామచంద్రారెడ్డి పై ఏ ఒక్కరోజు ఆయనపై నేను విమర్శించలేదు.. అయితే రామచంద్రారెడ్డి మూడు నాలుగు సార్లు విలేకరుల సమావేశం నిర్వహించి రాయదుర్గం నియోజకవర్గం లో ఏదో జరిగిపోతుందంటూ, లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తూ, దిగజా రుడు మాటలు మాట్లాడుతూ నాపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు అంటూ ఎమ్మెల్యే కాలువ అన్నారు.. కాపు రామచంద్రారెడ్డి ఆయన విషయాలలో నేను ఏది తల దూర్చలేదని, అయినప్పటికీ నాపై కాపు రామచంద్రారెడ్డి వ్యాఖ్యలు ఎందుకు చేస్తున్నాడో నాకు తెలియదు అన్నారు? ఇంకోసారి కాపు నాపై వ్యాఖ్యలు చేస్తే మాత్రం జీవితకాలం గుర్తుపెట్టుకునేలా చేస్తానంటూ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కౌంటర్ ఇచ్చరు.. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పార్టీ కమిటీ అధ్యక్షు డు కాదలూరు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ తలారి గంగాధర్,నాయకులు శ్రీరాములు,దొడగట్ట రామాంజనేయులు, చన్నవీర, తిప్పేస్వామి పాల్గొన్నారు..

## ముదిగల్లు గ్రామంలో పర్యటించిన
### మున్సిపల్ చైర్‌పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్.



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆదే శాల మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు 4.5. వార్డులో మార్నింగ్ వాకింగ్ కార్యక్రమానికి వచ్చిన మున్సిపల్ చైర్ పర్సన్ , తలారిగౌతమి సోమశేఖర్ నిసన్మానించిన ముదిగల్లు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాస్ రెడ్డి ధనంజయ్ ఊటంకి రామాంజనేయులు గౌని మంజునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి





పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగురు మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధారణ గురించి బైకు లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ర్యాలీ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోం దన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయార న్నారు. అందుకే హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. ఈ అవగాహన ర్యాలీలలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తో పాటు సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు మీడియా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పయ్యావుల సోదరుల సహాయంతో కోనాపురం రోడ్డుకు మరమ్మతులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనాపురం నుండి గంగవరం రోడ్డు గుంతలు పడడంతో పోవడానికి వీల్లేకుండా ఉండడంతో పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు తెలపడంతో వారి స్పందించి వారి సహాయ సహకారాలతో కోనాపురం నుండి గంగవరం వెళ్లే దారి మరమ్మతుల కోసం మట్టిని తొలి, మరమ్మతులను గ్రామ ప్రజలు పాల్గొని మొదలు చేయడం జరిగింది. రోడ్డు మరమ్మత్తులు కోసం సహాయ సహకార అందించిన పయ్యావుల సోదరులకు గ్రామం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ప్రతాప్ చౌదరి, పురుషోత్తం, ఎర్రిస్వామి, నారాయణస్వామి, భాస్కర్, రమేష్, శశిభూషణ్, రాము, సుబ్బరాయుడు, వంశీ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లకు అభివృద్ధి అవసరం లేదా..?

పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి వైకాపా కౌన్సిలర్లకు అవసరం లేనట్టు కనిపిస్తోందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆమోదం తోనే అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశానికి ముందుగా విచ్చేసిన చైర్మన్ సంతకం చూసి వెళ్లిపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఆరు మంది కౌన్సిలర్లతో పాటు చైర్మన్ తుంగ ఓబులపతి సంతకం చేసి వెళ్లిపోయినందున తాను పాల్గొంటున్న ఈ సమావేశానికి కోరం ఉందని, సమావేశం కొనసాగించాలని కమిషనర్ క్రాంతికుమార్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లతో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ అత్యవసర సమావేశానికి కౌన్సిలర్లు బాధ్యతతో హాజరుకావాలని, మీకు అభివృద్ధి అవసరం లేదా అని ప్రశ్నించారు. ప్రజలతో ఓట్లు వేయించుకొని మీరు కౌన్సిలర్ గా ఈ హోదాలోకి వచ్చారని, పుట్టపర్తి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని చెప్పిన మీరే ఎందుకు సమావేశానికి గైర్హాజరయ్యారని ప్రశ్నించారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి జరుగుతుంటే ఎందుకు అడ్డుపడుతున్నారన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో చైర్మన్ కు ఎంత బాధ్యత ఉందో ఈ సమావేశం నుంచి వెళ్లిపోవడం చూస్తే అర్థమవుతుందన్నారు. శాసనసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎలా వ్యవహరిస్తున్నారో ఇక్కడ కూడా వైకాపా కౌన్సిలర్లు అదేవిధంగా వ్యవహరిస్తున్నారన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా చిత్రావతి నది ఒడ్డున పార్క్ నిర్మించడం జరిగిందని, ప్రతిరోజు ఈ పార్కుకు వందల సంఖ్యలో పిల్లలు వస్తూ ఆడుకుంటున్నారని దీనిని సైతం రాజకీయం చేయడం సమంజసంగా లేదన్నారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారని, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను కలుపుతూ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి డిపిఆర్ తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారన్నారు. పుట్టపర్తిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. అంతకుమునుపు కౌన్సిలర్లు మాట్లాడుతూ పుట్టపర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి విషయంలో అధికారులు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, తమకు తెలియకుండా అధికారులు తమ వార్డులలో అవసరమైన వారికి పనులు అప్పగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో కొందరి ఇంటి దొంగల వల్ల ఒకే కాంట్రాక్టర్ కు పెద్ద ఎత్తున పనులు లభిస్తున్నాయని, ఆ వ్యక్తికి కొందరు అధికారులు టెండర్ కోడింగ్ చెబుతున్నారన్న అనుమానం కలుగుతోందని కౌన్సిలర్ రత్నప్ప వాపోయారు. ఈ విషయంపై కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ లక్ష పైన జరిగే ప్రతి పనికి ఈ ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్ పిలిచి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

## హెూన్నూరు దర్గాలో భక్తుల సందడి



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హెూన్నూర్ గ్రామంలో వెలిసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం దర్గాలో అమావాస్య సందర్భంగా శుక్రవారం భక్తులు సందడి ఏర్పడింది. జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి మొక్కుబడును తీర్చుకున్నారు. ప్రతి నెల అమావాస్య రోజు భక్తులు దర్గాకు వచ్చి సమాధి వద్ద పూలమాలవేసి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. రాత్రికి అక్కడే నిద్రపోయి వారి కోరికలు తీర్చుకుంటున్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి, ప్రాకారోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూలవిరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము, అన్న ప్రసాదము సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకలు చేయించుకుని మొక్కుబడును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి , ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, ధర్మకర్త మండలి, అన్నదాన కమిటీ సభ్యులు, చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుకల్లులో పేకాట రాయుళ్లను పట్టుకొన్న పోలీసులు : శెట్టూరు ఎస్సై నరసింహారెడ్డి



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామశివరుల్లో పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ పి రవిబాబు, కళ్యాణ దుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ సి నీలకంఠేశ్వర్ పర్యవేక్షణలో సెట్టూర్ పిఎస్ఐ నరసింహారెడ్డి మరియు సిబ్బంది తో పాటు ఐదుకళ్ళు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తుల నుండి రూ.4860లు నగదు 6 బైకులు మరియు పేకాట రాయుళ్ళను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## బెలుగుప్పలో సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్ప, ఎంపీ యుపిఎస్ యాలగలవంక, జడ్పీహెచ్ఎస్, దుద్దెకుంట, జడ్పీహెచ్ఎస్ కాలువపల్లి, ఎంపీ యుపిఎస్ కోనంపల్లి, కేజీబీవీ బెలుగుప్ప పాఠశాలలు పాల్గొన్నాయి. వీటిలోని మంచి ప్రతిభ కలిగిన వాటికి బహుమతులను ప్రకటించారు. ఇండిజువల్ స్మార్ట్ గ్లోవ్స్ ఫర్ స్పీచ్ లెస్ పీపుల్ జడ్పీహెచ్ఎస్ యలగలవంక గ్రూపు విభాగంలో ఎన్. గుండ్లపల్లి మొదటి స్థానం, జడ్పీహెచ్ఎస్ కాలువపల్లి ద్వితీయ స్థానం సాధించారు. యలగలవంక సైన్స్ టీచర్ బి. సూరిబాబు ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా వినియోగదారుల ఫోరం దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల సాధన ఇప్పుడు సరళతరంమైందని డిజిటలైజ్ కావడం వల్ల హక్కుల సాధన కోసం త్వరగా మన హక్కును సాధించుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎంఈఓ హరికృష్ణ, హెచ్ఎం వెంకట ప్రసాద్, రమణమూర్తి, గోపాల్ రెడ్డి పిడి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెంచాలి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ఆడపిల్లలకు నిర్దేశిత వయసులోపు పెళ్లిళ్లు చేయకుండా, తల్లిదండ్రులు వారిని చదువు పట్ల ఆసక్తిని పెంచి ప్రోత్సహించాలని సచివాలయ మహిళా కార్యదర్శులు పద్మావతి, నాగేశ్వరి తెలిపారు. వజ్రకరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు సచివాలయ మహిళా కార్యదర్శిలు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ 2 తిమ్మప్ప, తట్రగల్ హెచ్ఎం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాల్యవివాహాల కట్టడికి 100 రోజుల కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న వయసులో వివాహాలు చేయడం శ్రేయస్కరం కాదని, వీటితో బాలికల శారీరక, మానసికంగా ఎదుగుదల క్షీణిస్తుందని గుర్తు చేశారు . బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కల్పించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వేధింపులు ఎదురైనా తక్షణమే 112, 100, 10 98 నంబర్లకు కాల్ చేస్తే పోలీస్ శాఖ వెంటనే స్పందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అనంతపురం పోలీసులకు
# రాష్ట్ర స్థాయి గౌరవం!!

### ఏబిసిడి, అవార్డు దక్కించుకున్న సైబర్ క్రైం ఛేదన!!

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతూ, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న భారీ ఆర్థిక మోసానికి తెరదించడంతో అనంతపురం జిల్లా పోలీసులకు రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక, ఏ బి సి డి, అవార్డు వరించింది. శుక్రవారం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర డీజీపీ ,హరీష్ కుమార్ గుప్తా, గారి చేతుల మీదుగా ఈ అవార్డును అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ , స్వీకరించారు. ఈ సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి ,ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కాంబోడియా నుంచి డిల్లీ వరకూ ఫేక్ యాప్ మోసం గుట్టు రట్టుకాంబోడియా దేశం నుంచి ఫేక్ యాప్‌లను ఆపరేట్ చేస్తూ, డిల్లీ కేంద్రంగా దేశవ్యాప్తంగా ఫ్రాడ్ డబ్బును ఫేక్ అకౌంట్లలోకి మళ్లిస్తున్న ముఠా గుట్టును జిల్లా పోలీసులు అత్యంత నైపుణ్యంతో ఛేదించారు. రాయదుర్గం మండలం వేపరాళ్లకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నరసింహప్ప 18-06-2025న ఇచ్చిన ఫిర్యాదు మేరకు Cr.No.112/2025 గా కేసు నమోదు చేసి, BNS 318(4) IT Act 66(D) సెక్షన్ల కింద దర్యాప్తు చేపట్టారు. సైబర్ బృందాల సమన్వయంతో విజయం జిల్లా ఎస్పీ పి. జగదీష్ పర్యవేక్షణలో, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో సీఐలు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్, ఎస్సైలు నాగమధు, గుర్నాథ రెడ్డి నేతృత్వంలో రాయదుర్గం యు.పి.ఎస్, రాయదుర్గం రూరల్ మరియు జిల్లా సైబర్ విభాగం పోలీసులు సమిష్టిగా రంగంలోకి దిగారు. రూ.41.20 లక్షల



స్వాధీనం ఐదుగురు అరెస్ట్01-08-2025న ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి, రూ. 41.20 లక్షల నగదు, 08 సెల్‌ఫోన్లు, కారు, 20 ఏటీఎం కార్డులు, 15 సిమ్ కార్డులు, 05 బ్యాంక్ పాస్‌బుక్స్, 10 చెక్‌బుక్స్, 02 రూటర్స్ స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో దేశవ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ బ్యాంక్ అకౌంట్లలోకి మోసపూరితంగా డబ్బు బదిలీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఫ్రాడ్ డబ్బును క్రిప్టో కరెన్సీ ద్వారా విదేశాలకు తరలించే ప్రయత్నంలో ఉన్న సమయంలోనే పోలీసులు అప్రమత్తమై నిందితులను పట్టుకున్నారు. ప్రజల్లో నమ్మకమే లక్ష్యంఇలాంటి కీలక కేసులను సమర్థవంతంగా ఛేదించినప్పుడే పోలీసులపై ప్రజల్లో గౌరవం పెరుగుతుందని జిల్లా ఎస్పీ ,జగదీష్ , పేర్కొన్నారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరిన్ని క్లిష్టమైన కేసులను సమిష్టిగా, వేగంగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జిల్లాకు అరుదైన గౌరవంరాష్ట్ర వ్యాప్తంగా కీలక నేరాల దర్యాప్తులో అసాధారణ ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాలకు మూడు నెలలకు ఒకసారి ప్రకటించే ఈ ఏబిసిడి, అవార్డు అనంతపురం జిల్లాకు దక్కడం విశేషం. ముఖ్యంగా గౌరవ రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం జిల్లా పోలీసుల కృషికి మణిహారంగా నిలిచింది.

### జాతీయస్థాయిలో మూడవసారి ఉత్తమ బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్న సర్పంచ్ మోనాలిసా



**వజ్రకరూరు, మేజర్ న్యూస్ :** వజ్రకరూరు మండలం వజ్రకరూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మోనాలిసా జాతీయస్థాయిలో మూడవసారి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్నారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూ సిఐ) ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 16 నుంచి 19 వరకు నాలుగు రోజుల సర్పంచ్ శక్తి కార్యక్రమంలో శుక్రవారం మహిళా సాధికారత అనే అంశంపై అనర్గళంగా ప్రసంగించిన సందర్భంగా క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధుల బృందం పరిశీలించి సర్పంచ్ మోనాలిసాను బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును క్యూ సిఐ ప్రతినిధి హిమాన్స్ పాటిల్ చేతుల మీదుగా జాతీయస్థాయిలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు సర్పంచ్ మోనాలిసా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ జాతీయస్థాయిలో మూడోసారి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డుకు నన్ను గుర్తించి ఎంపిక చేసి అవార్డు అందించిన క్యూ సిఐ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేశారు.

### ఘనంగా ఎంపీ అంబిక జన్మదిన వేడుకలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అంతపురం పట్టణంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ గృహం లో జరిగిన జన్మదిన వేడుకలకు గుత్తి మండలం కరటికొండ గ్రామం చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ సూర్యచంద్రుడు, రవితేజ నారాయణస్వామి, రవి, ప్రభాకర్, సుధాకర్ ఎంపికు పుష్ప గుజ్జం అందించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉపయోగపడే పెన్నులు నోటు పుస్తకాలు అందజేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా నీతి నిజాయితీకి నిలువెత్తు రూపమని నిస్వార్థ ప్రజాసేవకు ప్రతి రూపమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మధు, రాజా, రంగస్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హార్మోని కేంద్రంగా...
# 31 దోపిడీకి రంగం సిద్ధం !

›› మొదటి పేజీ తరువాయి

గతంలోనే "మేజర్ న్యూస్" పలు కథనాలతో "పట్టుకోండి చూద్దాం నల్లధనం 100 కోట్లు.". అంటూ కథనాలు మొదలెట్టి వరుసగా ఎన్నో ఎన్నెన్నో.. ఎందరికో కనువిప్పు కలిగేలా ప్రయత్నం చేసింది. అదే పైన చెప్పినట్లుగా ఎంతవారు కానీ కాంత దాసులే అన్నట్లుగా విచారణకు వచ్చిన ఆ అధికారులు, ఆ సిటీలో కాలు పెట్టగానే అక్కడి అడ్డదిడ్డ అక్రమాలు మైమరిచేలా మీకు ఏ విధంగా దాసోహం అవుతున్నారో అది ఆ విచారణ అధికారులే చెప్పాల్సి ఉంది. అందులో ప్లాట్లు విల్లాలు తీసుకున్నవారు కూడా బడా బాబులు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు ఉన్నారన్న విషయం ప్లాట్ నెంబర్లతో పాటు మేజర్ న్యూస్ లో మేజర్ గానే వివరించాము. అవసరం అనుకుంటే మరోసారి ఉన్నతాధికారులకు తెలియజేసేలా ఆ వివరాలను బహిర్గతం చేస్తామని ఇందుమూలంగా తెలియజేస్తున్నాం.

**తాజాగా వెలుగులోకి వచ్చిన మరో దోపిడీ వివరాల్లోకెళ్తే...**

అనంతపురం రూరల్ రాప్తాడు పరిధిలోని హార్మోని సిటీ గురించి చాలామందికి తెలిసే ఉంటుంది. అది ఓ మేడిపండు అన్నట్లుగా... కొన్ని ఎకరాల్లో 730కి పైగా కాస్ట్లీ విల్లాలు, ప్లాట్స్ ఏర్పాటుకు అహుడా నుండి ఒక రకమైన అనుమతి పొందారు. అయితే అందు లోపల ప్రభుత్వ ప్లానింగ్ నిబంధనల మేరకు పాటించాల్సిన నిబంధనలు మాత్రం పాటించలేదని తెలిసింది. ఒకలా అనుమతి తీసుకొని మరోలా నిర్మాణాలు ఇష్టం వచ్చినట్లుగా , ప్రభుత్వానికి చెల్లించాల్సిన పలు రకాల పన్నుల విషయంలో కూడా కోత విధించినట్లుగా తెలిసింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసాం ఆయనే తమ అండ దండ అన్నట్లుగా పలువురు ముఖ్యులతో పబ్లిసిటీ చేసుకుంటూ అచోట భో " వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా ఓ ప్రైవేట్ స్కూల్ ను అడ్డగా మార్చుకొని సాగించారు. ఇదంతా గతం అందరికీ తెలిసిందే అయితే సంవత్సరపు ఆఖరి చివరి రోజు అయిన డిసెంబర్ 31 కూడా రెండు రకాలుగా క్యాష్ చేసుకోవాలని వినోదం పేరుతో ఆ హార్మోని కేంద్రంగా డిసెంబర్ 31న మరో దోపిడీకి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది.

**అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన ఆ వివరాల్లోకి వెళ్తే..**

డిసెంబర్ 31 వినోదం పేరుతో ఓ 600 మందికి పైగా అతిధులను ఆహ్వానించేలా అది కూడా రెండు రకాలుగా విభజించి ముందువైపు రూ,పదివేలు. వెనుక వైపు రూ, వేయి సీట్లు కేటాయించి బుల్లితెర నటులతో వినోదం అందిస్తామని చెప్పుకుంటూ ప్రముఖ ప్రజలకు లేని ప్రమాదాన్ని కొని తెచ్చి పెడుతున్నారని తెలిసింది. నగరానికి సుదూరంగా ఉన్న ఆ బహిరంగ ప్రాంతంలో ఒక్కసారిగా వందల కొద్ది ప్రజలు ఆ బుల్లితెర నటులు చేసే సందడి చూసేందుకు వెళ్లి ఎవరైనా ప్రమాదాలకు గురైతే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారు.? ఇప్పటికే జిల్లా పోలీస్ యంత్రాంగం నుండి ఈ హార్మోని 31 సంబరాలకు ఎలాంటి అనుమతి లేదని తెలిసింది. జిల్లా పోలీసు యంత్రాంగం అనుమతి ఇవ్వకున్నా టికెట్ల పేరుతో జరుగుతున్న వసూళ్ల దందా మాత్రం ఆగడం లేదు. ఈ వసూళ్లలో కూడా అధికార' పాలకుల నుండి ఒక రకమైన ఒత్తిళ్లను నగర ప్రముఖులపై తెస్తున్నట్లుగా తెలిసింది. ఖచ్చితంగా కొనాల్సిందే లేకుంటే మీకే కష్టం అన్నట్లుగా సంకేతాలు పంపుతున్నారని పలువురు మేజర్ న్యూస్ వద్ద ఆవేదన చెందుతున్నారు. ( అబ్బ అబ్బ.. సోషల్ మీడియాలో.. పై పైకి మాత్రమే డిసెంబర్ 31 బుల్లితెర నటులతో వినోదపు సంబరాలు అని చెప్పుకుంటూ లోలోనా అంతా మళ్లీ ఆ హా" సిటీలో పెట్టుబడులు పెట్టండి విల్లాలు, భూములు కొనుగోలు చేయండి నల్లధనానికి మేము మా అధికారులు గ్యారెంటీ అన్నట్లుగా అదో అద్భుత ప్రదేశం అన్నట్లుగా డబ్బులు పెట్టండి ఈ ప్రదేశం మళ్లీ దొరకదు అంటూ పీక్ స్టేజ్‌లో అబ్బబ్బ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటూ ఉండటం చూస్తుంటే ఏ స్థాయిలో వీరు బరితెగింపుకు పాల్పడుతూ అటు అధికారులను అక్రమకాసులతో మైమరిపించేలా ఇటు కొన్ని సోషల్ మీడియాలను కూడా ప్రలోభ పెట్టము అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు అనిర్వచ నీయం. ఈ హా"సిటిలో జరుగుతున్న వినోదపు దోపిడికి సంబంధించిన మరికొన్ని చీకటి కోణాలను కూడా మేజర్ న్యూస్ పక్క ఆధారాలతో మరో కథనం లో వివరించే ప్రయత్నం చేస్తుంది.

### నలుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**రూ.20,600లు, నాలుగు మొబైల్ ఫోన్స్ స్వాధీనం - ఎస్ఐ లోకేష్**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాళ్లూరు వెంకటంపల్లి చెరువు కట్టపై పేకాట ఆడుతున్న నలుగురు పట్టుకొని, వారి వద్ద నుండి రూ. 20,600ల నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు, ఎస్ఐ లోకేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీష్, డీఎస్పీ రవిబాబు ఆదేశాల మేరకు, రూరల్ సీఐ నీలకంఠేశ్వర పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్సై లోకేష్ మాట్లాడుతూ పాళ్లూరు వెంకటం పల్లి చెరువు కట్టపై ఐదు మంది పేకాట ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకొని, పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్నామని, శివ అనే వ్యక్తి తప్పించుకున్నాడని పేర్కొన్నారు. మండలంలో ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడతామని, మండలంలోని మద్యం, ఇసుక, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి దినం గస్తీ నిర్వహిస్తున్నామని ఎస్ఐ లోకేష్ పేర్కొన్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులను పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచుకుంటామని ఎస్సై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### 21న పోలియో చుక్కలు వేయించండి

**మీ పిల్లల భవిష్యత్తును కాపాడండి**

**రెండు పోలియో చుక్కలు ప్రతి బిడ్డను రక్షించండి**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డిసెంబర్ 21 ఆదివారం ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పిల్లల భవిష్యత్తును కాపాడండి పోలియో చుక్కల వల్ల వికలత్వం నివారించవచ్చని అలాగే పిల్లలకు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ అమర్నాథ్, భవిత సెంటర్ చిన్న మల్లప్ప తెలిపారు. మండలంలోని పిల్లల తల్లిదండ్రులకు పోలియో చుక్కలు సద్వినియోగం చేసుకోవాలని, హాస్పిటల్ లో, ఆయుష్మాన్ భారత్ కేంద్రంలో, గ్రామ సచివాలయంలో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.



### ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా, హొన్నూర్ గ్రామపంచాయతీ సీనియర్ టిడిపి నాయకుడు కేపీ, వన్నూరు స్వామి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మా ప్రియతమ నాయకుడు అంబికా లక్ష్మీనారాయణ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నెన్నో జరుపుకొని రాజకీయంగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే అనంతపురంలో జరిగిన ఎంపీ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీకి పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేకాట రాయుళ్లు అరెస్ట్

**-రూ.17,840 నగదు, 5సెల్ ఫోన్లు స్వాధీనం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి అర్బన్ పోలీసులు పేకాటరాయుళ్లను శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి పట్టణంలోని నందలపాడు పరిసర ప్రాంతాల్లో పేకాట స్థావరంపై అర్బన్ పోలీసులు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 17,840 నగదు, 5సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు అర్బన్ ఎస్సై గౌస్ బాషా తెలిపారు.



## రైల్వేలో ముగిసిన విద్యుత్ పొదుపు వారోత్సవాలు..

### నగదు అవార్డులు మంజూరు చేసిన డి ఆర్ ఎం సి.ఎస్. గుప్తా..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్,ఇంధన వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వక్తలు కోరారు.జాతీయ 34వ విద్యుత్, ఇంధన పరిరక్షణ వారోత్సవ వేడుకలు శుక్రవారం ముగిసాయి. ఈసందర్భంగా స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా,అదనపు డి ఆర్ ఎం సుధాకర్,గతిశక్తి సిపిఎం రామక్రిష్ణలు మాట్లాడుతూ... విద్యుత్, ఇంధనం, శక్తిని పొదుపుగా వినియోగించుకోవడంలో చిత్తశుద్ధి, నిబద్ధతలతో పనిచేసి జాతీయ స్థాయిలోనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి గుంతకల్లు రైల్వే డివిజన్ ఉత్తమ ప్రతిభ పురస్కారాలను అందుకోవడం చారిత్రాత్మకం అన్నారు. రైల్వే విద్యుత్ విభాగాలకు చెందిన అధికారులు ఎం.శ్రీనిభాష్,సి.వీరయ్య,సుదర్శన్ రెడ్డి, ఆర్.నాగేశ్వరరావుల ఆదేశాల మేరకు సిబ్బంది ప్రజల్లో అవగాహన, ప్రత్యేకంగా రైల్వేకాలనీలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో సీనియర్ సెక్షన్ ఇంజనీర్లు హరిక్రిష్ణ, శ్రీనివాసులు, రామ్మోహనరావు, మధుసూదనరావులతోపాటు విద్యుత్ విభాగం సిబ్బందిని వారు అభినందించారు. రాబోయే రోజుల్లో కూడా విద్యుత్ ను అవసరాల మేరకు వినియోగించు కోవాలని, ఇంధన పొదుపు అవశ్యకతను వివరించారు. ఈసందర్భంగా డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా గుంతకల్లు రైల్వే విద్యుత్ నిర్వహణ డిపోకు ఐదువేల రూపాయలు, రాయచూరు డిపోకు రెండు వేల రూపాయల చొప్పున నగదు అవార్డులను మంజూరు చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే విద్యుత్ విభాగాల సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ప్రజా దర్బార్

### గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు పట్టణం 8, 9 వార్డు ప్రజా సమస్యల నిమిత్తం మస్తాన్వలి దర్గా పక్కన సచివాలయం నెంబర్ 9 లో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, వాటి పరిష్కారం కొరకు ఇక్కడే పరిష్కారమయ్యే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలియజేశారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, సింగిల్ విండో ప్రెసిడెంట్ తలారి మస్తానప్ప, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పత్తి హిమబిందు, పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండి నాగభూషణం పున' నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన కురుబ ఉద్యోగుల సంఘం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు చెందిన ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించడం శుభ పరిణామం అని అనంతపురం జిల్లా కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పద్మావతి, ప్రధాన కార్యదర్శి మంగళకుంట నాగరాజు, కోశాధికారి ఓబులేసు లు అన్నారు. జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం సూపరింటెండెంట్ గా ఎండి నాగభూషణం ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు, ప్రత్యేక చొరవ తీసుకొని రి జాయినింగ్ కు కృషిచేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, జేఎన్టీయూఏ వీసీ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

### అనంతపురం వన్‌టౌన్ పరిధిలో

# “నకిలీ చోరీలు!!



### ముగ్గురు మహిళల కపట నాటకాలకు తెరదించిన వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు!!

### తప్పుడు ఫిర్యాదులపై సీఐ వెంకటేశ్వర్లు గట్టి హెచ్చరిక!!

**అనంతపురం క్రైమ్ న్యూస్ :** అనంతపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న మూడు బంగారం చోరీ ఫిర్యాదులు చివరికి నిజమైన చోరీలు కాదని తేలడంతో పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. తమ బంగారం పోయిందంటూ ముగ్గురు మహిళలు మూడు రకాలుగా చోరీ జరిగిందని ఫిర్యాదు చేయగా, వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు నేతృత్వంలో పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో ఎక్కడా చోరీ జరిగిన ఆనవాళ్లు లేవని స్పష్టమైంది.వివరాల్లోకి వెళితేడమూడు నెలల క్రితం అనంతపురం శారదానగర్‌కు చెందిన ఓ మహిళ తన మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు ఆ ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పూర్తిస్థాయిలో పరిశీలించగా, ఆమె చెప్పిన సమయంలో అక్కడ ఎటువంటి అనుమానాస్పద కదలికలు లేకపోవడంతో పాటు చోరీ జరిగినట్లు ఆధారాలు కనిపించలేదు.

దీంతో విచారణలో నిజం బయటపడగా, ఆ మహిళ, పోలీసులను క్షమించమని కోరుతూ తన తప్పును ఒప్పుకుంది.ఇదే తరహాలో అనంతపురం నగరంలోని నీరుగంటి వీధిలో నివసించే మరో మహిళ తన మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారని ఫిర్యాదు చేసింది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేసి, సీసీ ఫుటేజీలను పరిశీలించగా బంగారం అసలు పోనేదే లేదని నిర్ధారణ అయ్యింది. అనంతరం మహిళను లోతుగా ప్రశ్నించగా, తాను ఒక పెళ్లిలో బంగారం పోగొట్టుకున్నానని, ఈ విషయం భర్తకు తెలిస్తే ఇంట్లో గొడవలు జరుగుతాయని భయపడి పోలీసులకు అబద్ధం చెప్పినట్లు అంగీకరించింది.ఇటీవల గుత్తి రోడ్డులో మరో మహిళ తన మెడలోని బంగారం మాస్క్ వేసుకున్న గుర్తుతెలియని వ్యక్తి దోచుకెళ్లాడని ఫిర్యాదు చేసింది. అయితే అక్కడ కూడా పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు, ఇతర ఆధారాలను సేకరించి పరిశీలించగా చోరీ జరగలేదని తేలింది. ఈ విషయాన్ని పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

**సీఐ వెంకటేశ్వర్లు ఆవేదన!!**

ఈ మూడు ఘటనల నేపథ్యంలో వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు స్పందిస్తూ,చోరీ జరగకపోయినా చోరీ జరిగిందని తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల పోలీస్ యంత్రాంగం అనవసరంగా శ్రమించాల్సి వస్తోంది. ఇది తీవ్రమైన విషయం. ఇలాంటి తప్పుడు ఫిర్యాదులపై ఇకపై కఠిన చర్యలు తీసుకుంటాం,, అని హెచ్చరించారు.అలాగే వన్‌టౌన్ పరిధిలోని మహిళలకు విజ్ఞప్తి చేస్తూ,“నిజం లేకుండా పోలీసులకు ఫిర్యాదు చేయవద్దు. తప్పుడు సమాచారం ఇస్తే పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాన్ని బయటపెడతాం” అని స్పష్టం చేశారు.నిజమైన నేరాలపై దృష్టి మరలకుండాడతప్పుడు ఫిర్యాదుల వల్ల నిజమైన నేరాల దర్యాప్తుకు ఆటంకం కలుగుతుందని, ప్రజలు పోలీస్ వ్యవస్థను సహకరించాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు.





## దీర్ఘకాలిక సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి...

▸▸ మొదటి పేజీ తరువాయి

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న రైతులు ప్రజా సమస్యలు అధికారులు దృష్టిసాదించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మండల పరిధిలోని గ్రామమైన బాల వెంకటాపురం గ్రామంలో డివిజన్ మండల సచివాల సిబ్బందితో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రజాదర్బార్ ను ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో పంచాయతీ నిధులు ఉన్నప్పటికీ, తాగునీటి సౌకర్యాలు సరిగా లేకపోవడం, వీధిలైట్లు వేయకుండా నిర్లక్ష్యం వేయకుండా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు హెచ్చరించారు. పది రోజుల్లో బోర్ వేయించి మోటర్లు బిగించి నీళ్లు అందించాలని, వీధిలైట్లు ప్రతి వార్డులో వెలగాలని అధికారులకు సూచించారు అనంతరం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు 50,000 రూపాయలు విరాళ అందించామన్నారు. ఇప్పటికే గ్రామంలో రెండు కోట్ల 40 రూపాయలతో సిసి రహదారులు వేయించామని, సెట్టూరు మండలం మాకోడికి గ్రామంలో పాఠశాల కోసం స్థలం పరిశీలించి అవసరమైతే సొంత నిధులతో స్థలం ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రం తిమ్మసముద్రం ఇండస్ట్రియల్ పార్కులో ఇప్పటికే మంచి పరిశ్రమలు వచ్చాయని త్వరలోనే అన్ని ఏర్పాట్లు కాబోతున్నాయని, అందులోనే చిన్నపాటి కుటీర పరిశ్రమ కోసం భూమి కేటాయించామని, తిమ్మసముద్రం ఇండస్ట్రియల్ పార్కులో మౌలిక వసతులు కల్పించి, నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రతి తల్లిదండ్రి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. బాల వెంకటాపురం గ్రామంలో అక్కడికక్కడే అధికారులతో ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు కధం తొక్కారు.

## పురాతన ఆలయాలకు నూతన శోభ

### పెన్నోబిలం ఆలయ నూతన రథం తయారీకి సత్వర చర్యలుగవి మఠాన్ని సందర్శించిన ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పురాతన ఆలయాలను అభివృద్ధి చేసి, వాటికి పునర్వైభవం తీసుకొస్తామని దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠాన్ని శుక్రవారం ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవి మఠం స్థలాన్ని కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు 4.0ఎకరాలు కోరుతూ ప్రతిపాదనలు వచ్చినట్లు, వాటిని పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ ఏర్పాటుకు కావాలన్నా ప్రాంతంలో ఆరు ఎకరాలు భూమి ఉండగా, ఇందులో సుమారు రెండు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందన్నారు. అన్యాక్రాంతమైన గవి మఠం స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. బేసిక్ విలువను



ఆధారంగా చేసుకుని కూరగాయల మార్కెట్ కు గవి మఠం ఆలయ భూమిని అద్దెకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గవి మఠానికి చెందిన కర్ణాటక రాష్ట్రం తుంకూర్ లో ఉన్న వ్యాపార సముదాయానికి సంబంధించిన అద్దెల వసూళ్లలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి వేగవంతంగా అద్దె వసూళ్లకు చర్యలు చేపడుతామన్నారు. పెన్నహోబిలం ఆలయానికి రెగ్యులర్ ఈవోను త్వరలోనే నియమిస్తామని చెప్పారు. పెన్నహోబిలం ఆలయం గర్భగుడిలో స్వామివారి దర్శనానికి భక్తులకు కొంత ఇబ్బందికరంగా ఉందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పెన్నహోబిలం నూతన రథం తయారీకి వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి జి. మల్లికార్జున ప్రసాద్, దేవాదాయ శాఖ ఏఈ హరిత, గవి మఠం సహాయ కమిషనర్ కె. రాణి, ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఈవెంట్‌లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థి కి కాంస్య పతకం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సౌత్ ఆఫ్రికా లో ఈ నెల 15 వ తేదీన జరిగిన అంతర్జాతీయ యు ఐ పి ఎం (స్విమ్మింగ్, షూటింగ్, రన్నింగ్ లో ) ట్రై థ లాన్ వరల్డ్ ఛాంపియన్ షిప్ లో రఘు సైనిక్ స్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న జెశ్విన్ నాయుడు కాంస్య పథకం సాదించాడు. ఈ సందర్భంగా రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రాఘవేంద్ర, గురుప్రసాద్, లోకేష్ లు విద్యార్థిని అభినందించారు.



# ప్రజల సమస్యలకు మార్గం చూపండి..

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**ఓడి చెరువు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి వైపు ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ లో పుట్టపర్తి నియోజవర్గం లోని నల్లమాడ, అమడగూరు, ఓడి చెరువు మండలాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. గత వైసిపి ప్రభుత్వం లో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలు కేసులు ఎక్కువగా ఉన్నాయని, దీనికి కారణం గత వైసీపీ ప్రభుత్వ విధానాలే అన్నారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారఅన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించా రు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేశారనీ పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామాల అభివృద్ధికి చిత్త శుద్ధి తో అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రజా గ్రీవెన్స్ లో రెవిన్యూలో ఆస్తి తగదాలు ,గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన హౌసింగ్ బిల్లులు, నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నీ కోరారు. అనంతరం ప్రజల నుంచి పలు సమస్యలపై సుమారు 88 అర్జీలకు పైగా ఎమ్మెల్యే స్వీకరించారు. వచ్చిన ప్రతి అర్జీకి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అక్కడికక్కడే ఆయా మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ,ఓడి చెరువు మండల కన్వీనర్లు జయ చంద్ర, అమడగూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, నల్లమాడ మండల కన్వీనర్ మైలే శివశంకర్, మాజీ జడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ఒడిసి సహకార సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు నిజాం, కంచి సురేష్ , మస్తానమ్మ , బుద్ధల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి , పలువురు సర్పం చులు ఎంపీటీసీలు, మూడు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఇతర శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు వీఆ ర్వోలు సచివాలయ ఉద్యోగులు ,కూటమి పార్టీల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్‌తో ఉద్యోగం చేస్తున్న

# ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫిర్యాదు

◆ అగళి హై స్కూలులో ఏపీడి విచారణ
◆ సంవత్సర కాలంగా విధులు నిర్వహించిన ఎఫ్‌ఎ



**అగళి మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అగళి ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న చిక్కన్న కుమారుడు సి.రంగనాథ్ మరొకరి పేరు మీద కోడిపల్లి గ్రామానికి చెందిన రామన్న కుమారుడు ఆర్.రంగనాథ్ కు చెందిన సర్టిఫికెట్ తో ఉద్యోగం పొంది డ్యూటీ చేస్తున్నాడని అగళి గ్రామస్తులు నగేష్,నాగరాజులు డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో పీడీ ఆదేశాల మేరకు ఏపీడి శివానంద నాయక్ శుక్రవారం అగళి గ్రామానికి చేరుకొని ఫిర్యాదుదారులతో సమావేశమై కూలీల సమక్షంలో విచారణ చేపట్టినారు. అనంతరం అగళి హైస్కూల్లో చదివిన రంగనాథ్ కు చెందిన విద్యార్హత సర్టిఫికెట్లను పాఠశాలలో ఉపాధ్యాయులతో చర్చించి తనిఖీ చేశారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్ గా డ్యూటీ చేస్తున్న సి. రంగనాథ్ కేవలం 8వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడని 5.7.2024 వ తేదీన ట్రాన్స్ పా ర్మర్ సర్టిఫికెట్లు కూడా తీసుకువెళ్లినట్లు అక్కడి క్లర్క్ నుంచి తెలుసుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న సర్టిఫికెట్ నకిలీ సర్టిఫికెట్ అని తండ్రి పేరు, పుట్టిన తేదీ వేరుగా ఉందని తనిఖీలో ఏపీ డి శివానంద్ నాయక్ గుర్తించడం జరిగింది. దీంతో ఈ విషయమై సదరు ఫీల్డ్ అసిస్టెంట్ పై తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించనున్నట్లు ఏపీ డి శివానంద నాయక్ తెలిపారు. అయితే సి.రంగనాథ్ కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం నుంచి అగళి ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేశాడని తనది నకిలీ సర్టిఫికెట్ అని తేలడంతో ఇతనిని పదవి నుండి తొలగిస్తారో లేదోనని వేచి చూడాల్సిందే నని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శివానంద నాయక్,ఎంపీడీవో గంగాధర్, ఏపీవో మంజునాథ్ , టి ఏ దేవగిరి,టి ఏ ఈరన్న హై స్కూల్ క్లర్క్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 23న కొత్త చెరువులో జాబ్‌మేళా..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న కొత్తచెరువులో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. 23వ తేదీ కొత్తచెరువులోని శివ సాయి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, 20 కి పైగా కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొంటాయన్నారు. జాబ్‌మేళా కు సంబంధించిన పోస్టర్లను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి హరికృష్ణ, ఆర్డీవో సువర్ణలతో కలిసి గురువారం పుట్టపర్తి మండలంలోని పెడబల్లిలో పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెగా జాబ్ మేళాలో Tech Mahindra, 24/7, HDFC Bank, H1 HR Solutions, Mobile manufacturing company, NXA FP Company LTD, ACT Pvt Ltd, KIML, LMS, Dr Reddy»s, Hyundai Mobis, Just Dail, Paytm, Labournet, Young India లాంటి 20 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /డి. ఫార్మసీ, నర్సింగ్ / ఏనీ డిగ్రీ , ఏనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 25 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 091 99666 82246, 091 79815 41994 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోగలరు.



## "సూర్య" క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్

నంబులపూలకుంట, మేజర్ న్యూస్:2026 నూతన సంవత్సర నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ వాస్తవాలకు ప్రతిరూపం సూర్య దినపత్రిక అని కొనియాడారు. ప్రతిరోజు ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్య దినపత్రిక కృషి చేస్తోందని, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి సూర్య పత్రిక తీసుకు రావడం జరుగుతోందన్నారు. సూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించడం తనకెంతో సంతోషంగా ఉందని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ శ్రీరాములు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యానేరం

– పిడి అరుణకుమారి



తాడిపత్రి మేజర్ న్యూస్: బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని పిడి అరుణకుమారి పేర్కొన్నారు. పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న రజక కళ్యాణమండపంలో సిడిపిఓ సాజిదా బేగం అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అరుణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ బాల్యవివాహాలతో ఆడపిల్లల భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని అన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న కొత్త 5జి మొబైల్స్ ను అంగన్వాడి టీచర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, కోఆర్డినేటర్, అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు. 30

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన పరిటాల శ్రీరామ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సాయం సంబంధించిన చెక్కులను ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ పరిటాల శ్రీరామ్ శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మండల పరిధిలోని పెద్ద చిగులరేవు గ్రామానికి చెందిన రాగే నారాయణ స్వామికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 1,20, 859 సొమ్ముకు సంబంధించిన చెక్కును, మండల కేంద్రానికి చెందిన హుస్సేన్ పీరాకు మంజూరైన 1,00,527 సొమ్ముకు సంబంధించిన చెక్కును పరిటాల శ్రీరామ్ అందజేశారు. పేదరికంతో బాధపడుతూ వైద్యసాయం పొందడానికి తలకు మించిన అప్పులు చేసి ఆర్థికంగా చితికిపోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కష్టాలు ఇంచార్జ్ మనోహర్, పోలూరు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## జెవివి రాష్ట్ర కన్వీనర్ కుమారుడి నేత్రదానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**విశ్రాంత ఉపాధ్యాయుడు,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకె భాస్కర్ కుమారుడు సాకె కిరణ్ కుమార్(21 )అనారోగ్యంతో శుక్రవారం ఉదయం 7 గంటలకు మృతి చెందారు.తన కుమారుడి మరణం ఎంతో బాధ కలిగించినప్పటికీ అతడు చనిపోయిన కంటి చూపు లేని అభాగ్యులకు చూపు కలిగించడమే కాకుండా వారిలో తమ బిడ్డని సజీవంగా చూడాలనే ఉద్దేశంతో నేత్రాలను రెడ్ క్రాస్ సొసైటీకి దానం చేశారు.ఒక వ్యక్తి మరణించినప్పటికీ తనలో ఉన్న అవయవాలు కొద్ది కాలం పాటు పనిచేస్తాయని అంతలోపు వాటిని వేరే వారికి దానంగా ఇవ్వడం ఎంతో ఉపయోగమని వైద్యశాస్త్రం తెలియజేస్తుంది.ఇదే విషయాన్ని గత 35 సంవత్సరాలుగా నేను పనిచేస్తున్న జన విజ్ఞాన వేదికలో తెలుసుకోవడమే కాక ఇతరులకు కూడా తెలియజేశానని,అందులో భాగంగానే నా కుమారుడి నేత్రాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా చేసినట్లు సాకే భాస్కర్ తెలిపారు.ఎదైనా సంఘంలో పనిచేయడం అంటే ఉపన్యాసాలకే పరిమితము కాక, వాటి ఆశయాలను ఆచరించే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు.అలాంటి వారిలో భాస్కర్ ఒకరిని పలువురు కొనియాడారు.ఇందులో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతోపాటు చనిపోయిన కిరణ్ కుమార్ తల్లి అరుణ కుమారి జెవివి నాయకులు సాకె తిరుపాల్ అరవీటి ప్రసాద్ పాల్గొన్నారు.



# రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**- మంత్రులు ఆనం, నిమ్మల, అనగానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని రాష్ట్ర మంత్రులకు రాప్తాడుఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అమరావతిలోని మంత్రులు, అధికారుల కార్యాలయాలకు వెళ్లి పలు అంశాలపై విజ్ఞప్తి చేశారు. ముందుగా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిని గ్రామస్థులు, అధికారులు, ఆలయాల కమిటీ సభ్యులతో పాటు వెళ్లి అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాలు అందజేశారు. ఆత్మకూరు మండలం పంపనూరు దేవస్థానం రాజుల కాలంలో నిర్మించబడిందని.. ప్రతి ఆదివారం మరియు శుభదినాలలో వచ్చే భారీ భక్తుల రద్దీకి ప్రస్తుత నిర్మాణాలు సరిపోవడం లేదన్నారు. అందువలన ప్రతిపాదిత ఆలయ పునర్నిర్మాణానికి సీజీఎఫ్ నిధులు పొందటానికి, అభివృద్ధి పనులకు సుమారు 12 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. రాప్తాడు మండలం పండమేటి వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి సుమారు రూ. 3 కోట్ల నుంచి 6 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు. శ్రీదేవి, భూదేవి దేవాలయాలు నిర్మాణం, ఫ్లోరింగ్, మండపం నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు నియోజకవర్గంలోని 6 మండలాలలో భజన మందిరాల నిర్మాణం చేయాలని గ్రామస్థులు కోరుతున్నట్టు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి ఆనం సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ముఖ్యమంత్రి కార్యదర్శి రాజమౌళిని కూడా కలిశారు. పేరూరు ప్రాజెక్టు కాలువ కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే భూములిచ్చి రైతులు చాలా ఏళ్లుగా పరిహారం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వారికి పరిహారం ఇవ్వడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జల వనరుల శాఖ మంత్రి కార్యాలయ సిబ్బందిని కలిసి పేరూరు ప్రాజెక్ట్ మరమ్మతులు, కాలువ, ప్రాజెక్ట్ పనులను చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. మరోవైపు మంత్రి అనగాని సత్యప్రసాద్ ని కలసి పలు అంశాలపై వినతి పత్రం ఇచ్చారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ.ఎస్.డి. వెంకటకృష్ణను కూడా ఎమ్మెల్యే సునీత కలిశారు. ఏ.నారాయణపురం పంచాయతీ నుంచి పాపంపేట ను ప్రత్యేక పంచాయతీగా విభజించాలని కోరారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని ఓ.ఎస్.డి. తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు ఎల్ఓసి లకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

# 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మిస్తాం

**- ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నియోజవర్గంలో అవసరం ఉన్న చోట సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాలని ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణం ఎర్రగుంట సర్కిల్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు శ్రీరామ్ కు తమ సమస్యలు చెప్పుకుని అర్జీలు ఇచ్చారు. కొన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారమయ్యేలా అధికారులతో మాట్లాడారు. మరికొన్నింటికి నిర్ణీత గడువులోగా పరిష్కారమయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీల్లో సిసి రోడ్లు, సీసీ డ్రైన్స్ సమస్య అధికంగా ఉందని కొందరు కార్యకర్తలు చెప్పగా.. 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన వాటిని నిర్మించేలా చూస్తామన్నారు. అత్యవసరమున్న కాలనీల్లో కొత్తగా డ్రైనేజీలు కూడా నిర్మిస్తామన్నారు. ప్రజా దర్బార్ లో ప్రజలు ఇచ్చిన వినితులన్నింటిని సంబంధిత అధికారులకు అందజేస్తామని.. సమస్యల పరిష్కారంలో ఎక్కడా రాజీ ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దూదేకుల రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, చేనేత టిడిపి ప్రముఖులు సందా రాఘవ, పురుషోత్తం గౌడ్, తలారి చంద్రమోహన్ బాబు, గంగారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వస్తువులో నాణ్యత తప్పనిసరి ఉండాలి

**- ఎంఈఓలు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రతి వస్తువులో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని ఎంఈఓ1 రాజేశ్వరి దేవి, ఎంఈఓ 2 గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక ఎమ్మార్సీలో వినియోగదారుల హక్కుల గురించి వివరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 24న వినియోగదారుల దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి వినియోగదారుడు తాము కొనుగోలు చేసిన వాటిపై నాణ్యత ఉండాలి సరి అయిన తూకం కూడా ఉండాలని తెలిపారు. ఎమ్మార్పీ ధరలకే అమ్మే విధంగా వస్తువులు ఉండాలని తెలిపారు. అదే కాకుండా వస్తువులు కొనుగోలు విషయంలో ప్రశ్నించే తత్వము కూడా ఉండాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల్లో కూడా చైతన్యం తీసుకొని రావాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఇందులో గెలిపించిన విద్యార్థులు జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని తెలిపారు.

## హత్య కేసు ఛేదించినందుకు జిల్లా పోలీసుల కు ఎ బి సి డి అవార్డు

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం మండలం లో ఓ హత్య కేసును చేదించిన అప్పటి జిల్లా ఎస్పీతో పాటు, ఇప్పటి డిఎస్పి సిఐ ఎస్ఐ లకు శుక్రవారం రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఏ బి సి డి అవార్డును అందుకున్నారు. వివరాలో కెళితే..2024 వ సంవత్సరంలో ధర్మవరం మండలం నాగలూరు గ్రామం, పెద్ద వంక వద్ద ఒక గుర్తు తెలియని పురుష శవం గుర్తించి ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 39/2024 యు/ఎస్ 174 క్రైమ్ పీసీ (గుర్తు తెలియన శవంగా) మొదట కేసు నమోదు చేశారు. ఈ కేసు పై పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసులు మృతున్ని గుర్తించారు. తర్వాత మృతుని మరణం పై అనుమానం వచ్చినందున ఒక సంవత్సరం తర్వాత పూడ్చిన శవాన్ని బయటకు తీసి రీ పోస్ట్ మార్టం చేయించి కూపీ లాగారు. మృతున్ని చంపిన ఐదు మంది నిందితులను గుర్తించి రిమాండ్ కు తరలించారు. ఎంతో కష్టతరమైన ఈ కేసును క్షేదించినందుకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అభినందిస్తూ ఏబిసిడి అవార్డును అందజేశారు. అవార్డును అప్పటి సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న, డీఎస్పీ హేమంత్ కుమార్, ధర్మవరం రూరల్ సీఐ ఎన్.ప్రభాకర్, ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ శ్రీనివాసులు, వారి సిబ్బంది బి.చత్రు నాయక్, జి.బాలకృష్ణ కె.అనిల్ కుమార్ లను ఉత్తమ (ఏబిసిడి) అవార్డును అందుకున్నారు. అవార్డుతో పాటు నగదు కూడా బహుకరించారు.



## బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పల్స్ పోలియో




రామగిరి మేజర్ న్యూస్ బిడ్డ అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు అని రామగిరి మండలం వైద్యశాఖ అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేయించండి అని పోలియో చుక్కలు వేయించడం మర్చిపోకండి అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేజీబీవీ విద్యార్థులతో కలసి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కుళ్లాయప్ప, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ,ఏఎన్ఎం అసిస్టెంట్ శ్రీజ, ఆశా వర్కర్లు గంగ రత్నమ్మ, ముత్యాలమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-వైద్యాధికారి శివకృష్ణ**



రాప్తాడు మేజర్ న్యూస్ మండల వ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు , ప్రజలు విజయవంతం చేయాలని ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ అన్నారు . శుక్రవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 27 గ్రామాల్లో 35 పల్స్ పోలియో బూతులను 1బూత్ టోల్గేట్ వద్ద నిర్వహిస్తున్నామని మండలంలోని వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు, వ్యాక్సినేటర్లు , అంగన్వాడీ కార్యకర్తలు మొత్తం 160 మంది సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమాల్లో పాల్గొంటారని, ముగ్గురు రూట్స్ సూపర్వైజర్లు అందుబాటులో ఉంటారని మండలం వ్యాప్తంగా 4218 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను అందిస్తామని తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వైద్య సిబ్బంది పల్స్ పోలియో బూతులు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు



గోరంట్ల, మేజర్ న్యూస్ : అనంతపూర్ పార్లమెంట్ ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ 61వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతపురం ఆయన నివాసంలో పరిధిలో అంబికా అభిమానులు బంధుమిత్రులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు భారీ గజమాలతో వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా సత్కరించి ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని ఇంకా జరుపుకోవాలని దేవుడు నిండు నూరేళ్లు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం సింగల్ విండో చైర్మన్ బెల్లాల చెరువు చంద్ర, ఎస్ టి, ఎస్ సి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ ఇతరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి స్టూడెంట్స్‌కు స్టడీ మెటీరియల్ పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని వానవోలు ఉన్నత పాఠశాల, ఖాజాపురం కేజీబీవీ స్కూల్ మరియు గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన యుటీఎఫ్ నాయకుల సమక్షంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు గోరంట్ల మండలం మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి చదువు యొక్క ఔన్నత్యాన్ని, నైతిక విలువలను, చదువుకుంటే జీవితంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎలా ఉంటాయో తెలియజేసి పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా అన్ని హై స్కూల్స్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న విద్యాధరణిని యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ ఆంజనేయులు, జిలాన్ భాష, కేశవరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ఈశ్వరయ్య, రాఘవ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, వృషభ దేవుడు, నాగమణి, దేవాంగం నరేష్, మైనార్టీ నాయకులు ఆసియా భాను, షామీర్ భాష, అమానుల్లా చాంద్ భాషా, సల్మాన్, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కందిపంటకోత ప్రయోగం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని కురుమాల, చౌట కుంటపల్లి గ్రామాలలో శుక్రవారం మండల వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటరంగా చారి ఆధ్వర్యంలో కందిపంట కోత ప్రయోగం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 10X10మీటర్ల ప్లాటు లో ర్యాండముగా నెంబర్ ప్రకారం నిర్వహిం చడం, ప్రస్తుతం సాగు చేసిన పంటలో వాతావరణం అను కూలించక పూత, పిందే రాలిపోయిందని, పంటల బీమా రావాలంటే రైతులకు పంట పొలాల్లో పంటకోత ప్రయోగాలు చేయటం చాలా ముఖ్యం అన్నారు. ఈ కందిపంటకు కాయతోలుచ్చు పురుగు ఆశించి పురుగు మందులు అధికంగా,రసాయనక మందులు అధికంగా వాడటం వలన రైతు వెంకటరమణప్ప అధికారులకు వివరించినట్లు తెలిపారు. కందిపంట దిగుబడి అసజానకంగా లేదని మండలంలో సాగు విస్తీర్ణం కూడా చాలా తగిందిన్నారు.వాతావరణం అనుకూలించక పంటదిగుబడి తగ్గే ప్రమాదంఉందన్నారు. ఈ కార్యక్రమం లో వీహెచ్ఎ వరలక్ష్మి, పంటల బీమా అధికారులు రైతు సేవ కేంద్రం సిబ్బంది వాసు వర్ధన్,శీను రైతులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ కు ఎస్ టియు నాయకుల ఘన స్వాగత సన్మానం..



**రొళ్ల మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా రొళ్ల మండలము నకు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ,మోహన్ కు ఎస్ టి యు,నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి ఆనంద్ కుమార్ తదితరులు మాట్లాడుతూ విద్యారంగంలో ఉపాధ్యాయుల సమస్యలను మరియు ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళికలో సెలవు రోజులను మినహాయించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంఈఓ కు తెలియపరచడం జరిగినది. ఈ విషయంపై వెంటనే ఆయన స్పందించి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరియు రొళ్ల మండల విద్యాభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేస్తానని ఎంఈఓ మోహన్ తెలియజేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హరికుమార్ ఇక్బాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే

# ప్రజా దర్బార్..

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వంలో ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నల్లమడ, ఆమడుగురూ, ఒడిసి మండలాల ప్రజల కోసం ఓ డి సి సాయి ఐటిఐ క్యాంపస్ లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్న సంకల్పంతో ముందుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో ఓ డి సి మండల టిడిపి అధ్యక్షులు జయ చంద్ర, జనసేన మండల అధ్యక్షులు మేకల ఈశ్వర్, ఏఎంసీ చైర్మన్ పూల శివప్రసాద్, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా ద్వారా

# చెరువులకు నీరు అందిస్తాం..

### ఎమ్మెల్యే చొరవతో రూ.14 కోట్ల పెండింగ్ నిధులు విడుదల....

### లేపాక్షి లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు, నాయకులు



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ చరవతో శుక్రవారం నాడు ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మొదట అధికారులు మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించి పథకాలను వివరించడం జరిగింది ఆ తర్వాత ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ పట్టు పరిశ్రమ కు సంబంధించి బకాయలు ఎమ్మెల్యే బాలయ్య చొరవతో 14 కోట్ల రూపాయలు విడుదల చేశారని, అదేవిధంగా లేపాక్షి మండల వ్యాప్తంగా 1600 ఎకరాలలో పట్టు పరిశ్రమ రైతులు ఏర్పాటు చేశారని తెలిపారు ఎప్పటికప్పుడు సిరికల్చర్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు , త్వరలో హంద్రీనీవా ద్వారా లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న చెరువులకు నీరు అందిస్తామని తెలిపారు ఒక నాయన పల్లి గ్రామానికి తప్ప మిగిలిన అన్ని గ్రామాల్లోని చెరువులకు బాలయ్య చొరవతో నీరు అందిస్తున్నట్లు తెలిపారు, విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 24 గంటల పాటు త్రీఫేస్ విద్యుత్ గ్రామాలకు ప్రత్యేకంగా లైన్ తీసుకువెళ్లామని, కావలసినవారు త్రీఫేస్ కనెక్షన్ కొరకు వెంటనే సంప్రదించవచ్చు అన్నారు, అగ్రికల్చర్ అధికారి శ్రీలత మాట్లాడుతూ లేపాక్షి మండలం ను మద్యస్థ కరువుగా లేపాక్షి మండలం ప్రభుత్వం ప్రకటించిందని, ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు, డాక్టర్ వెంకట చిరంజీవి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన పల్స్ పోలి ఉంటుందని ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరూ పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు, ఆ తర్వాత తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ మాట్లాడుతూ కొండూరు గ్రామం వద్ద ఏపీఐఐసీ ద్వారా 500 ఎకరాలు భూమి సేజ్ కొరకు తీసుకుంటున్నామని తెలిపారు, మైదుగోళం , కొండూరు గ్రామాల్లో రీ సర్వే ద్వారా ఆర్ఎస్ ఆర్ పూర్తయింది అన్నారు , ప్రస్తుతం మానేపల్లి, లేపాక్షి, కోడిపల్లి గ్రామాలకు సంబంధించి రీ సర్వే జరుగుతోందన్నారు , ఎంఈఓ నాగరాజు నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం 100 డేస్ ప్రోగ్రాం నిర్వహిస్తోందన్నారు, చివరగా మండల కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలయ్య చొరవతో 15 కోట్లు నిధులు వెచ్చించి గ్రామాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కోసం వెచ్చించామన్నారు, అదేవిధంగా ఎం జె పి ఏ పి పాఠశాలలో 40 లక్షల రూపాయలు విలువ మరమ్మత్తు పనులు కూడా ఎమ్మెల్యే బాలయ్య సొంత నిధులు వెచ్చించారన్నారు, దీంతోపాటు కుర్లపల్లి పాఠశాలలో 15 లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాల మరమ్మతు పనులు కూడా చేపడుతున్నారు, ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 58 అర్జీలు వచ్చాయని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు వీటిని ఆయా శాఖలకు పరిష్కారం కొరకు బదిలీ చేస్తున్నామన్నారు, రెవెన్యూ కొరకు 46, మండల అభివృద్ధి అధికారికి 2, అగ్రికల్చర్ 2, ఎలక్ట్రికల్ 2 అర్జీలు వచ్చాయన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి కన్వీనర్లు బాలాజీ, నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, గలిబిపల్లి శివశంకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణప్ప, ఎంపీటీసీ గంగాధర్ , కోడిపల్లి నాగరాజు, సతీష్, కొత్తపల్లి నాగరాజు, సిరివరం బాబా , డీలర్లు అధికారులు ఎంపీడీవో నరసింహమూర్తి, ఇతర మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు , గ్రామ సచివాలయ సిబ్బంది నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వైన్స్ లో నిప్పు పెట్టిన నిందితుడు

**తాడిమర్రి మేజర్ న్యూస్ ;-** మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వైన్స్ లో గత నెల వ్యవధిలో రెండుసార్లు అగ్నిప్రమాదానికి కారణమైన నిందితుడిని పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు, శ్రీ బాలాజీ వైన్స్‌లో వరుసగా జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టారు. షాపులో అమర్చిన సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించడంతో పాటు, ఇతర ఆధారాలను సేకరించి నిందితుడిని గుర్తించారు. ఈ క్రమంలో తాడిమర్రి గ్రామానికి చెందిన అంకె ఇంద్ర అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు అదే బ్రాందీ (వైన్) షాపులో పనిచేసిన వ్యక్తి కావడంతో, పరిసరాలు, సమయాలు, పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగి ఉండటం వల్ల చాలా చాకచక్యంగా షాపులో నిప్పు పెట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలిందని ఎస్సై కృష్ణవేణి తెలిపారు. “ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు” అన్న సామెతను తలపించేలా నిందితుడు వ్యవహరించినప్పటికీ, సాంకేతిక ఆధారాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ సహాయంతో అతడిని గుర్తించగలిగామని ఆమె అన్నారు. ఈ ఘటనల వల్ల షాపుకు ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. నిందితుడిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై కృష్ణవేణి తెలిపారు.

## వాటర్ ఫిల్టర్ వితరణ చేసిన సూర్య నాయక్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి శుక్రవారం నాయిని చెరువు పల్లికి చెందిన సూర్య నాయ క్ మంచినీటి వాటర్ ఫిల్టర్‌ను ఆసుపత్రి సిబ్బందికి అందజే శారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ ఫిల్టర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఇటీవల తవలం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సూర్య నాయక్ సేవాభావాన్ని మండల కన్వీనర్ తొట్లి శేఖర్ రెడ్డి ప్రశంసించారు. దాతృత్వంతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఆయన మరింత సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దకడపలవారిపల్లి సొసైటీ అధ్యక్షుడు బడా రాజారెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణ, మహేష్, మునిస్వామి నాయక్, బాలకృష్ణ నాయక్, వెంకటరమణ నాయక్, వేణుగోపాల్, నరసింహులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి

### విద్యుత్ సమస్యలపై ఏఈ నిలదీసిన ప్రజా ప్రతినిధులు




**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు సూచిం చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ సునీతా బాయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా శాఖల వారీగా అధికారులు సంబంధించిన అంశాలపై వివరించడం జరిగింది. ముఖ్యంగా పలు గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ వైర్లు స్తంభాలు ఏర్పాటు చేయకపోవడం వలన నానా ఇబ్బందులకు గురవుతున్నామని, సంబంధించిన విద్యుత్ శాఖ అధికారి గౌరీ శంకర్ ను పలువురు సభ్యులు ప్రశ్నించారు. బిల్లులు మాత్రం పంచాయతీ లలో లక్షలాది రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తున్నామని తాము చెప్పిన పనులు సంబంధించిన అధికారులు చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ రైతులు రబీ సాగులో వేరుశనగ వేసుకోవడానికి ఆయా గ్రామ సచివాలయాల్లో రైతు సేవ కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకుని విత్తన కాయలు తీసుకోవచ్చున్నారు. అంతే కాకుండా ప్రస్తుతం పంటల సాగు చేస్తున్న రబీ సాగు సంబంధించి పంట నమోదు ఈక్రా బుకింగ్ చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు గైర హాజరు కావడం జరిగింది కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన హరీష్ బాబు

**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద సుమారు 275 మీటర్ల పొడవుతో, రూ.40 లక్షల జనరల్ ఫండ్ వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సమన్వయంతో ధర్మవరంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు లేకుండా నాణ్యమైన రోడ్లు నిర్మించడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

# సైబర్ కేసు ఛేదింపులో జిల్లా పోలీసులకు ఏబీసీ అవార్డులు

**- డీజీపీ చేతుల మీదుగా సత్కారం**



రాయదుర్గం, మేజర్ న్యూస్: సైబర్ కేసు ఛేధింపులో రాష్ట్రంలోనే అత్యుత్తమ ప్రతిభ కనబరచిన రాయదుర్గం అర్బన్, రూరల్ సీఐలు జయానాయక్, వెంకటరమణ లు కనబరచిన ప్రతిభకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మంగళగిరి పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏబీసీడీ( అవార్డ్ ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్ ) అవార్డులను అనంతపురం రేంజ్ డీఐజీ షిమూషి సమక్షంలో జిల్లా ఎస్పీ జగదీష్ అందుకున్నారు. రాయదుర్గం మండలంలోని వేపరాల గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి నరసింహప్ప గత జూన్ 18వ తేదీన ఇచ్చిన పిర్యాదు(క్రైం నెంబర్ 112-2025, యుఎస్ 318(4) బీఎన్ఎస్ అండ్ సెక్షన్ 66(డి) ఆఫ్ ఇట్ యాక్ట్ నమోదు చేశారు. ఆ కేసు దర్యాప్తు మేరకు జిల్లా ఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో సీఐలు జయానాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్, ఎస్సైలు నాగమధు, గుర్నాథ్ రెడ్డి ల సారధ్యంలో పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయి. 2025 ఆగస్టు 1వ తేదీన ఐదు మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి, వారి నుండి రూ.41.20 లక్షల నగదు, 8 సెల్ ఫోన్లు, ఒక కారు, 20 ఏటీఎం కార్డులు, 15 సిమ్ కార్డులు, 5 బ్యాంకు పాస్ పుస్తకాలు, 10 చెక్కు బుక్కులు, 2 రూటర్స్ స్వాధీనం చేసుకున్నారు. దేశ వ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ అకౌంట్లలోకి సదరు డబ్బు వెళ్లినట్లు దర్యాప్తులో తేల్చారు. ఢిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి ఫ్రాడ్ చేసిన డబ్బు మార్పిడి చేశారు. క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైన కరెక్ట్ సమయంలో సైబర్ నేరగాళ్ల గుట్టురట్టు చేశారు. ఈ కేసుల ఛేదనలో అత్యంత ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి ప్రతి మూడు నెలలకోమారు ఇచ్చే ఏబీసీడీ అవార్డు జిల్లాకు దక్కడంతో డీజీపీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

# పెన్నహోబిలం అభివృద్ధి పనులు పరిశీలించిన ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగే అభివృద్ధి పనులను దేవదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలించారు. అనంత జిల్లాల దేవాలయాల పర్యటనలో భాగంగా ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం ఏసీ జి. మల్లికార్జున ప్రసాద్ తో కలిసి పెన్నహోబిలం దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, ఆలయ అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నరసింహ స్వామి చెంత ప్రత్యేక పూజలు జరిపి ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పెన్నహోబిలం దేవాలయ నాలుగు గోపురాలు, చుట్టూ ఉన్న ప్రాకారం, మెట్లు వద్ద జరిగే శాండ్ బ్లాస్టింగ్ పనులను పరిశీలించి, గుత్తేదారు గౌతంరెడ్డిని పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి, భక్తులకు అందే సౌకర్యాలు, స్వామివారి నిత్య పూజ నివేదనలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి, దేవదాయ శాఖ ఏఈ హరిత, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కృష్ణదేవరాయ అంతర్ కళాశాలల మహిళా క్రీడల పోటీలు




అనంతపురం విద్య మేజర్ న్యూస్ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ మహిళల క్రీడల పోటీలు శుక్రవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్కే యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ బోర్డ్ డాక్టర్ బి జెస్సి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సహదేవులు హాజరయ్యారు. ఈ టోర్నమెంట్ లో 10 డిగ్రీ కళాశాలల క్రీడాకారులు 8 క్రీడలలో పాల్గొంటున్నారు. మొదటి రోజు జరిగిన పోటీలలో బాల్ బ్యాడ్మింటన్ లో కేఎస్ఎన్ మహిళ కళాశాల అనంతపురం విన్నర్ గాను ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి అనంతపురం రన్నర్ గాను నిలిచాయి. కోకో లో ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి ఫైనల్ కు చేరింది. సెకండ్ సెమీఫైనల్ జరగాల్సి ఉంది. చెస్ విజేతగా ఎస్వీ డిగ్రీ కళాశాల విన్నర్ గాను మహిళా కళాశాల రన్నర్ గాను నిలిచాయి. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, స్థానిక డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్, శత్రుఘ్న, నగేష్ నాయక్ పాల్గొన్నారు. శనివారం బాడ్మింటన్ క్రికెట్ ,హాకీ క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని ఆర్ట్స్ కళాశాల పిడి శ్రీరామ్ తెలిపారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



లేపాక్షి మేజర్ న్యూస్ :- ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి హరిహర నాథ్ సందర్శించారు ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆ తర్వాత ఆలయ విశిష్టత ఆలయ గైడ్ రఘు ద్వారా ఆయన తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయంలోని ఏడు శిరస్సుల నాగేంద్రుడు, విరూపన్న రక్తచాయాలు, వేలాడే స్తంభం, సీతాదేవి పాదం, అర్ధాంతం కాగిన కళ్యాణమండపం , పెయింటింగ్ తదితర వాటిని చూసి ఆయన తన్వయత్వం చెందారు ఆ తర్వాత ఆలయంలోని వీరభద్ర స్వామి, దుర్గాదేవికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు ఆ తర్వాత ఆలయ మర్యాదలతో వారిని ఈవో నరసింహమూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రమీల, వీఆర్వో రాజేష్ , హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు



**అనంతపురం, మేజర్ న్యూస్,** అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనార్టీ వారి ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు అనంతపురం అర్బన్ రుద్రంపేట పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయగిరిజమ్మ, డిప్యూటీ మేయర్ వాసంతి, రుద్రంపేట పంచాయతీ వైఎస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ, వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి, వెంకట్రాముడు, ఎంఎస్ఎస్ షాషావలి, అక్కమ్మ, జయమ్మ, నాగమణి, షేక్ బార్ ఆరిఫా, సిమ్మి, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## నేటి నుంచి
# అజ్మీర్ ఉరుసుకు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన అజ్మీర్ లోని హజ్రత్ ఖాజా గరీబన్ నవాజ్ వారి 814వ ఉరుసు ఉత్సవాల సందర్భంగా రైల్వేశాఖ రాయలసీమ మీదుగా అజ్మీర్-యలహంక-అజ్మీర్ మధ్య ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి.

అజ్మీర్ నుంచి యలహంక వెళ్ళే నంబర్ 09601 సూపర్ ఫాస్ట్ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 20, 27 తేదీల్లో శనివారాల్లో అజ్మీర్ నుంచి రాత్రి 08:15 గంటలకు బయలుదేరి, కిషన్ ఘర్ 07:48/50, జైపూర్ 10:40/50, దుర్గాపూర్ 11:02/04, సవాయి మాధోపూర్ 01:00/20, కోటా 02:30/40, రామ్ గంజ్ మండీ 03:18/20, భవాని మండీ 03:38/40, షామ్ ఘర్ 03:51/53, రత్లాం ఆదివారం ఉదయం 06:00/05, బరోడా 10:20/30, సూరత్ 12:35/40, వల్సద్ 01:20/22, వాపి 01:38/40, వసాయిరోడ్ 02:52/54, కళ్యాణ్ 03:55/57, లోనవాలా 05:27/30, పూణె 06:30/40, డోన్దురాత్రి 08:00/02, ఖుర్దు వాడి 09:13/15, షోలాపూర్ 10:25/30, గుల్బర్గా 11:56/58, వాడి 12:40/42, గుంతకల్లు తెల్లవారుజామున 04:40/50, అనంతపురం సోమవారం ఉదయం 06:30/32, ధర్మవరం 08:30/40, యలహంక కు మధ్యాహ్నం 12:00 గంటలకు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో బెంగళూరు/యలహంక నుంచి అజ్మీర్ వెళ్ళే నంబర్ 09602 సూపర్ ఫాస్ట్ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 22,29 తేదీల్లో సోమవారాల్లో బెంగళూరు నుంచి రాత్రి 10:00 గంటలకు బయలుదేరి యలహంక 10:40/42, ధర్మవరం 02:20/22, అనంతపురం 03:08/10, గుంతకల్లు తెల్లవారుజామున 04:20/23, వాడి ఉదయం 08:20/22, గుల్బర్గా 09:02/04, షోలాపూర్ 10:55/11:05, ఖుర్దువాడి 12:25/27, డోన్డు మధ్యాహ్నం 02:38/40, పూణె సాయంత్రం 04:00/10, లోనవాలా 05:40/42, కళ్యాణ్ 07:22/25, వసాయి రోడ్ రాత్రి 08:35/40, వాపి 09:51/53, వల్సద్ 10:34/36, సూరత్ 11:48/53, బరోడా 01:53/02:03, రత్లాం 05:55/06:00, షామ్ ఘర్ బుధవారం ఉదయం 08:48/50, భవాని మండీ 09:10/12, రామ్ గంజ్ మండీ 09:33/35, కోటా 10:20/30, సవాయి మాధోపూర్ మధ్యాహ్నం 12:15/40, దుర్గాపూర్ 02:03/06, జైపూర్ 02:40/50, కిషన్ ఘర్ 04:10/12, అజ్మీర్ కు సాయంత్రం 05:05 గంటలకు చేరుకుంటుంది.

# మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మరు

**అంత చిత్తశుద్ధి ఉంటే అప్పుడే మెడికల్ కళాశాలల్ని ఎందుకు పూర్తి చేయలేదు- పరిటాల శ్రీరామ్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని.. ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి 4లక్షల 79వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న వారు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం కోసం భారీగా ఖర్చులు పెట్టుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నట్టు తెలిపారు. వైద్యం విషయంలో ఎవరూ ఇబ్బంది పడకూడదన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్దేశ్యం అన్నారు. ఇందుకోసం ఎన్టీఆర్ వైద్య సేవల్ని విస్తృతం చేయడంతోపాటు మెడికల్ కళాశాలల్ని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అయితే పీపీపీ మోడల్ అంటే ప్రైవేట్ పరం అన్నట్టుగా వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీకి అంత చిత్తశుద్ధి ఉంటే వారి ప్రభుత్వ హయాంలో ఎందుకు వాటిని పూర్తి చేయలేదని నిలదీశారు. వైద్యం, వైద్య విద్య అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని... వైసీపీ ఫేక్ ప్రచారాలను ఎవరూ నమ్మరని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సి సి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, ఐ టి డి పి రామకృష్ణ, బొట్టు కిష్ట, జింకల రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచండి

**-నీరు నిల్వ కుంటలతో జల సిరులు**
**-వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర చౌదరి**



రాప్తాడు మేజర్ న్యూస్ :వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచండి అని వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర చౌదరిరైతులకు ప్రజలకు సూచించారు రాప్తాడు మండలంహంపాపురం మైక్రో వాటర్ షెడ్ కార్యక్రమంలో నీటి నిల్వ కుంటలు కార్యక్రమాన్ని వాటర్ షెడ్ అధికారులు, కమిటీ సభ్యులు ప్రారంభించారు. హంపాపురం వాటర్ షెడ్ కమిటీ చైర్మన్ యోగేంద్ర చౌదరి మాట్లాడుతూ గ్రామంలో మరువ వంక లో దాదాపు రూ. 6 లక్షలతో మూడు నీటి నిల్వ కుంటల పనులు ప్రారంచామన్నారు. నీటి నిల్వ కుంటలతో భూగర్భ జలాలు అధికంగా పెరుగుతాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నీటి నిల్వ కుంటలు తీయిస్తామన్నారు. పచ్చదనం పెంపునకు కృషి చేస్తామన్నారు.

## దివ్యాంగురాలు ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి**
**ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి**
**దివ్యాంగుల హక్కుల చట్టం కింద కేసు నమోదు చేయాలి**



అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 19అనంతపురం జిల్లా కూడేరు మండలం కడదరకుంట గ్రామానికి చెందిన... ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి... జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి బుధవారం రోజున మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల ప్రాంతంలో పాయిజన్ సేవించడం జరిగింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న లక్ష్మీదేవిని కుటుంబ సభ్యులు అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకురావడం జరిగింది. ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మరియు ఇతర దివ్యాంగ సంఘాలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎఫ్ఎం వార్డులో ఉన్న లక్ష్మీదేవిని పరామర్శించి ధైర్యంగా ఉండమని చెప్పడం జరిగింది. కూడేరు స్టేషన్ లో జరిగిన ఈ సంఘటన పై స్టేషన్ హౌస్ హౌస్ ఆఫీసర్ గారు ఆత్మహత్యానికి పాల్పడిన లక్ష్మీదేవికి న్యాయం చేయవలసిందిగా కోరుతూ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం ముద్దాయిల మీద ఎఫ్ ఐ ఆర్ కట్టి రిమాండ్ కి పంపవలసిందిగా డిమాండ్ చేశారు.

## బీహార్ ముఖ్యమంత్రిని కఠినంగా శిక్షించాలి

**బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**అనంతపురం నగరంలో ముస్లింల నిరసన ర్యాలీ**
**రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలని డిమాండ్**




అనంతపురం, మేజర్ న్యూస్, బీహార్ ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని ముస్లిం మైనార్టీలు ప్రజా సంఘాల నేతలు శుక్రవారం మధ్యాహ్నం నిరసన ర్యాలీని అనంతపురం నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలోని జామియా మసీదు నుంచి ఆసర్ గేటు వరకు నిరసన ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన నితీష్ కుమార్ ను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మహిళలంటే కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా పదవిని అనుభవిస్తున్న ఆయన అనుసరించిన తీరు చాలా దౌర్భాగ్యమని కొనియాడారు. మహిళలంటే గౌరవం తెలియని బీహార్ సీఎం నితీష్ కుమార్ డౌన్ డౌన్ వెంటనే క్షమాపణ చెప్పాలి లేదంటే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని బీహార్ సీఎం వెంటనే పదవిని తొలగించాలి ఈ కార్యక్రమంలో ఐ ఎం ఎం మహబూబ్ బాషా, జాకీర్ హుస్సేన్ హ్యూమన్ రైట్స్ శర్మ వలి కాంగ్రెస్ నాయకుడు ఇమ్రాన్ వైయస్సార్ వన్నూరు భాష రాజు శిక్షావలి బషీర్ ఆసిఫ్ హుస్సేన్ పీరా జిలన్ ఖాదర్ షంషీర్ ఉమర్ షామీర్ గౌస్ చాంద్ బాషా ఇస్మాయిల్ భాష చోటు నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోండి.

**ప్రభుత్వవైద్యాధికారుల పిలుపు**





కుందుర్పి మేజర్ న్యూస్ రేపు దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియోను పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని కుందుర్పి ప్రభుత్వవైద్యాధికా రులు తరుణ్ సాయి,సోమేష్ కుమార్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదుసంవత్సరాల వయసు కలిగిన వారందరూ పోలియోచుక్కలు తీసుకోవాలన్నారు. మండలంలో 13గ్రామ పంచాయతీలలో 36 గ్రామాలలో 45 పోలియో కేంద్రాల ద్వారా 7900మంది చిన్నారులకు పల్స్ పోలియో అందించేందుకు అన్నిఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు.ప్రతి తల్లిదండ్రి మీపిల్లలకు పోలియోచుక్కలు వేయించి, పోలియో రహితవ్యాధుల నుండి చిన్నారులను కాపాడుకోవాలని అన్నారు.

## విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలి..

**షిర్డీ సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప**



రామగిరి మేజర్ న్యూస్ విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలి అని శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో ఉన్న శిరిడి సాయి విద్యానికేతన్ లో వందేమాతరం ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందేమాతరం అక్షరాలతో కవాతు నిర్వహించారు. శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమం యొక్క ప్రాముఖ్యతను భారత స్వాతంత్ర పోరాటంలో ఉద్యమం యొక్క విలువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేదే సైన్స్ ఫేర్..

**మండల విద్యాశాఖ అధికారులు**



రామగిరి మేజర్ న్యూస్: విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ అనేది ఎంతో దోహదం చేస్తుంది అని రామగిరి మండల విద్యాశాఖ అధికారులు వెంకట ప్రకాష్, శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేశారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో రామగిరి మండలం లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుతమైన సందేశాలను అందించే నమూనాలతో చాకచక్యంగా వివరించారు. ఏడు ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

## వైభోపేతంగా వేణుగోపాల స్వామి ధనుర్మాసం..

**-వేణుగోపాల స్వామి కి విశేష పూల అలంకరణ.**
**-భక్తులకు కనువిందు...-ఆలయ కమిటీ ప్రెసిడెంట్ శేష సాయి. అర్చకులు సత్యనారాయణ స్వామి.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల వేణుగోపాల స్వామి ధనుర్మాసం ప్రాత కాల శుభ సమయమున స్వామివారికి పంచామృదభిషేకము తదనంతరము శుక్రవారం స్వామివారికి రుక్మిణి అమ్మవారికి విశేష పూల అలంకరణ గావించడం జరిగింది. స్వామివారికి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము వైభోపేతంగా జరిగినది. ఇందు లకు ఆలయ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ శేష సాయి, కార్యదర్శి వెంకటరమణ, ట్రెజరర్ సుమంత్ కుమార్, డైరెక్టర్ సత్యనారాయణ రావు, రామారావు.బ్రాహ్మణ పెద్దలు యావన్మంది భక్తులు విశేషంగా పాల్గొనడం జరిగింది, ప్రధాన ప్రధాన అర్చకుడు సత్యనారాయణ స్వామి వారు కార్యక్రమం నిర్వహించారు.

## గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శివానగర్ ఆశా కార్యకర్త అయిన ఇర్ఫాన్ (47) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు ఇర్ఫాన్ ఆశా కార్యకర్తగా ఉంటూ తన కుటుంబాన్ని పోషించేవారు. అనుకోకుండా గురువారం రాత్రి కొన్ని అనారోగ్య సమస్యలతో పాటు గురక రావడంతో, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరీక్షించిన తర్వాత వారు అప్పటికే మృతి చెందడం జరిగిందని, గుండెపోటుతో మరణించడం జరిగిందని తెలిపారు. ఆశా కార్యకర్తగా ఇర్ఫాన్ ఎన్నో సేవలను కొనసాగించి, తోటి ఉద్యోగుల వద్ద, అధికారుల వద్ద మంచి గుర్తింపు పొందారని తెలిపారు. వీరికి ఇమ్రాన్, దాదు, షామీర్ అనే ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇందులో ఇమ్రాన్ కు వివాహం జరిగిందని తెలిపారు. మొత్తం మీద అనుకోకుండా ఇర్ఫాన్ మృతి చెందడం వల్ల ఆ కుటుంబం విషాద ఛాయాల్లో మునిగిపోయింది. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని స్థానికులతో పాటు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు.

## పట్టణంలో మూడు రోజులపాటు నీటి సరఫరా ఉండదు

**- మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణానికి కావలసిన త్రాగునీటిని దృష్టిలో ఉంచుకొని ఈ నెల 20వ, 21, 22వ తేదీలలో (మూడు రోజులపాటు) పట్టణంలో నీటి సుబ్బారావు ఉండదని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లపల్లి డ్యాం నుండి తంబాపురం వరకు, తంబాపురం నుండి తిక్క స్వామి నగర వద్ద గల ఫిల్టరేషన్ ప్లాంట్ కు వద్ద మోటార్ల ద్వారా పట్టణానికి నీరును పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తంబాపురం వాటర్ వర్క్స్ వద్ద ఉన్న ఎమ్మెస్ మ్యాని ఫోల్డ్ చాలా సంవత్సరాలు కావడం వలన బాగా దెబ్బతిని నీరు వృధాగా పోతున్నాయని తెలిపారు. దాని స్థానంలో కొత్త ఎమ్మెస్ మ్యాన్ ఫోల్డ్ తయారు చేసి బిగించడం కొరకు మూడు రోజుల సమయం పడుతుందని, అందుకనే మూడు రోజులపాటు పట్టణంలో నీటి సరఫరా ఉండదని వారు తెలిపారు. కావున పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని, అదేవిధంగా మున్సిపల్ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని తెలిపారు.





## ప్రజల సమస్యలు
# తీర్చడమే నా లక్ష్యం

### ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నాం : ప్రభుత్వ విప్ కాలవ

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ప్రజలు సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు.. శుక్రవారం హీరేహాళ్ లో ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రజలు దగ్గర్నుంచి సమస్యలు అర్జీలు రూపంలో స్వీకరించారు.. దీంతో ప్రజల సమస్యలను తీర్చడానికి ఎమ్మెల్యే,అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద బడుగు బలహీనవర్గాలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వమని, అట్టడుగు వర్గాలకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలకు నేరుగా సేవ చేయడానికి మాత్రం తాను ముందుంటారని కాలవ అన్నారు.. ఈ ప్రజా దర్బార్లో 107 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చినట్లు అధికారులు తెలిపారు.. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా హెల్త్ సెంటర్కు భూమి పూజ చేశారు.. తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దాసా నాయక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో యోగానంద, హనుమేష్, పంచాయతీరాజ్ పరిపాలన అధికారి బలరాం రావు, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఓబులాపురం మాజీ సర్పంచ్ సత్తెప్ప గారి వెంకటేశ్, బెలగల బసవరాజు, మండల శాఖ అధికారులు, తెదేపా నాయకులు ఎంపిటిసి తలారి గంగాధర్, మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పే స్వామి, మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు, శ్రీరాములు, తెలుగు యువత కార్యదర్శి మురడి చన్న వీర, బీరుగుడా తిప్పేస్వామి, చన్న వీర, నాగలాపురం గోవింద్, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలువ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ అంగనవాడి కార్యకర్తలకు సాంసంగ్ మొబైల్ ఫోన్లను కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 138అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి అంగన్వాడి కార్యకర్తలకు, సెక్టార్ సూపర్వైజర్లకు రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు చేతుల మీదుగా 145 మొబైల్ ఫోన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంగన్వాడీ కేంద్రాల సేవలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు. పోషణ ట్రాకర్, రియల్ టైమ్ మానిటరింగ్ వంటి కార్యక్రమాల అమలులో ఈ మొబైల్ ఫోన్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని, ఈ మొబైల్ ఫోన్ల ద్వారా తల్లి–శిశు ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సిడిపిఓ నాగమణి, సెక్టార్ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, గీత, శాంతమ్మ, తిరుపాల్ బాయి, బ్లాక్ కోఆర్డినేటర్ వెంకటరంగయ్య అంగన్వాడీ వర్కర్లు, పార్వతి రామాంజనమ్మ, శైలజ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### ఒక బైకు, రెండు ఫోన్లు, ఒక కోడిపుంజ, రూ.35,150లు నగదు స్వాధీనం - ఎస్ఐ లోకేష్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ములకనూరు గ్రామ సమీపంలో కోడిపందాల ఆడుతున్న ఇద్దరు వ్యక్తులని అరెస్టు చేసినట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ డిఎస్పి రవిబాబు, ఆదేశాలతో, రూరల్ సీఐ నీలకంటేశ్వర ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ. 35,150లు నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైకు ఒక కోడిపుంజును, స్వాధీనం చేసుకున్నట్లయితే ఎస్ఐ లోకేష్ తెలిపారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు చేస్తూ, విచ్చలవిడిగా మద్యం, పేకాట, తదితర కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షతోపాటు చట్టపరమైన చర్యలు చేపడతామని ఎస్ఐ లోకేష్ హెచ్చరించారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఈడిగ సందీప్ మరణం బాధాకరం

### సందీప్ కుటుంబానికి అండగా ఉంటాం అధైర్య పడవద్దు - ధర్మతేజ



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని ముద్దినాయన పల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ ఉద్యోగి ఈడిగ సందీప్ (25) గుండెపోటుతో మరణించడం బాధాకరమని టిడిపి యువ నాయకులు ధర్మతేజ పేర్కొన్నారు. ఈడిగ సందీప్ మరణ వార్తతో, ముద్దినాయన పల్లి గ్రామస్తులు శోకసముద్రంలో మునిగారు. ఇంత చిన్న వయసుకే గుండెపోటుతో మృతుని తల్లిదండ్రులు భాధ వర్ణాతితమని చెప్పవచ్చు. ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచనల మేరకు మృతుని గ్రామానికి టిడిపి నాయకులతో కలిసి ధర్మతేజ చేరుకొని, సందీప్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని, అధైర్పడవద్దని, ఆ కుటుంబాన్ని ధర్మతేజ ఓదార్చారు. మృతుని కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, వృత్తిని అంతిమయాత్రలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు విద్యార్థుల కోసం 40 వేల రూపాయల రేకుల షెడ్డు నిర్మించిన బ్యాంకు ఉద్యోగి లోకేష్.

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలో ని కొత్తూరు గ్రామంలో తరగతి గదుల కొరత వల్ల విద్యార్థులు ఆరుబయట చెట్లు కింద తరగతులు నిర్వహించే పరిస్థితి. విద్యార్థులకు ఎండకు, వర్షం వచ్చిన చాలా ఇబ్బంది పడే పరిస్థితి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగావత్ రవీంద్రనాథ్ తన మిత్రులైన బ్యాంకు ఉద్యోగి లోకేష్ ని సంప్రదించి వారి పాఠశాల స్థితిగతులను, వారి పిల్లలు పడుతున్న ఇబ్బందులను లోకేష్ తెలపగా వెంటనే ఆ ఆ పిల్లల కోసం 40వేల రూపాయలు తో రేకుల షెడ్డు ను లోకేష్ మిత్రులైన సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఒంటిమిద్ది నాగరాజు, గరుడాపురం విజయ్ సహకారంతో నిర్మిహించారు. శుక్రవారం కొత్తూరు పాఠశాల లో దాత బ్యాంకు ఉద్యోగి లోకేష్ వారి మిత్రులను వారి పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో వారి సేవలు ఘనంగా కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేగావత్ రవీంద్రనాథ్ఎస్ ఎం సి ఛైర్మన్ గోవిందప్ప ఉపాధ్యాయలు అలివేలుమంగ, మల్లారెడ్డి, రామాంజనేయులు, కృష్ణ ,శివాసినీ బాయ్అదేవిధంగా లోకేష్ మిత్రులైన ఒంటిమిద్దె నాగరాజ్, గరుడాపురం విజయ్, టీచర్ మంజునాథ్ యాదవ్, చైతన్య, శ్రీనాథ్ చౌదరి, ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అంబికాను గజమాలతో సత్కరించిన దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పుట్టిన రోజు సందర్భంగా శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు ఆయనను గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు దాసరి గంగాధర్,శింగనమల ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ, టీ యన్ యస్ యఫ్ బండి పరశురామ్,చల్లా నాగరాజు,చలమయ్య,దళిత సంఘాల నాయకులు చిన్న అంజినేయులు ,బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురామ్,అనిల్,యూనిట్ ఇంచార్జ్ ప్రకాష్,గురుగుంట్ల లింగమయ్య నారాయణ స్వామి,శివయ్య,నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూర్ ఉన్నత పాఠశాలలో
# సైన్స్ ఫేర్ పోటీలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** విద్యార్థినీ, విద్యార్థులు వైజ్ఞానికంగా రాణించాలంటే సైన్సు పట్ల మక్కువ పెంచుకోవాలని ఎంపీడీవో శివాజీ రెడ్డి, ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు. వజ్రకరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించారు. పోటీలను ఎంపీడీవో శివాజీ రెడ్డి ప్రారంభించగా, న్యాయ నిర్ణయితుగా పిసిపి కొత్తకోట ఉన్నత పాఠశాల హెచ్ఎం వి రాజ్ కుమార్, కొనకొండ్ల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఈ వేణుగోపాల్ వ్యవహరించారు. సైన్స్ ఫెయిర్ పోటీలను మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప, స్థానిక ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెచ్.ఎం డి. నాగరాజు, గైడ్ టీచర్లు, సిఆర్ఎంటిలు కె. ఓబులపతి, టి. మహమ్మద్ రఫీ, డి. శశికళ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తాము తయారుచేసిన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. న్యాయ నిర్ణీతల సూచన మేరకు ఉత్తమ ప్రాజెక్టులను ప్రదర్శించిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఇందులో వజ్రకరూర్ ఏపీ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదివే ఎస్. ఇస్మాయిల్ ప్రథమ స్థానం, పిసిపి కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదివే సి మైథిలి రెండో స్థానం, వజ్రకరూర్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే ఆర్ శ్వేతా భాయ్ మూడో స్థానానికి ఎంపికైనట్లు తెలిపారు. వ్యక్తిగత పోటీల్లో విద్యార్థి ప్రాజెక్టు కింద వజ్రకరూర్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి. సందీప్, టీచర్ ప్రాజెక్టు కింద రాగులపాడు ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స ఉపాధ్యాయులు ఎస్ కృష్ణ ప్రదర్శించిన ప్రాజెక్టులకు జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు శనివారం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తమ్మరాజు, ఉపాధ్యక్షులుగా ఏ జైపాల్, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా బసవరాజు, ట్రెజరర్ గా అనిల్ కుమార్ వీరితోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తమ్మ రాజు మాట్లాడుతూ కేఏస్ బాబు ఎమ్మార్పీఎస్ స్థాపించిన రాష్ట్ర అధ్యక్షులు



ప్రకాష్ మాదిగ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజు మా మీద నమ్మకంతో మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారి వెంట ఉండి పోరాడేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## బెలుగుప్పలో ఆదివారం శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో కురుబ పెద్దలు, కురుబ సోదరులు, సోదరీమణులు, కుల బాంధవుల ఆధ్వర్యంలో సాహితీవేత్త, సంగీత విద్వంసులు, కురుబల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. స్థానిక కంబలి సొసైటీ ఆవరణంలో శ్రీ కనకదాస విగ్రహానికి ఉదయం 9 గంటలునుండి కురుబ సోదరులు, సోదరీమ ణులు భక్తిశ్రద్దలతో కుల గురువు ఆధ్వర్యంలో స్వామివారి విగ్రహానికి పూజా కార్యక్రమాలు ఉంటాయని, సాయంత్రం 3గంటలకు ట్రాక్టర్ ను పూలతో ప్రత్యేకంగా అలంకరించి, అలంకరించిన వాహనంలో శ్రీ కనకదాస ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వాహనం ముందు మహిళలు చిన్నారులు కళశాలతో, గోరవయ్యాల నృత్యాలతో, డప్పు కొట్టే కళాకారుల విన్యాసాలతో శ్రీ కనకదాస విగ్రహ ఊరేగింపు ఉంటుందని కావున బెలుగుప్ప మండల, గ్రామ, కురుబ సహోదరులు, సోదరీమణులు శ్రీ కనక దాస పూజా కార్యక్రమంలోను, మరియు ఊరేగింపులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు, కార్యక్రమం అనంతరం అన్నప్రసాద వితరణ జరుగునని శ్రీ కనకదాస జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలలో నుండి ఎంపిక కాబడి విద్యార్థులలో శు క్రవారం మండల స్థాయిలో విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జునలు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కన్యూమర్ డే పోటీలలో భాగంగా చూచి రాత, వక్తృతవు పోటీల్లో మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం నందు జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా చూచి రాతలు విద్యార్థులు తెలుగు మీడియం నందు సాయి జ్యోతి జెడ్పిహెచ్ఎస్ సింగనహళ్లి, ఇంగ్లీష్ మాధ్యమం నందు ఎస్ జయలక్ష్మి, జడ్పిహెచ్ఎస్ దేవగిరి ఇంటర్మీడియట్ లెవెల్ లో డి. హిందూ కేజీబీవీ బొమ్మనహాల్ వకృత పోటీల్లో భాగంగా తెలుగులో బి భవిత జడ్పీహెచ్ఎస్ సింగనహళ్లి ఆంగ్ల మాధ్యమంలో బి చిన్నారి, కేజీబీవీ బొమ్మనహాల్ విద్యార్థులతో పాటుగా, కెరీర్ గైడెన్స్ విభాగంలో తెలుగు మాధ్యమంలో మౌనిక, జడ్పిహెచ్ఎస్ దేవగిరి ఆంగ్ల మాధ్యమంలో బి చిన్నారి, కేజీబీవీ బొమ్మనహాళ్ విద్యార్థులు ఎంపికైనట్టుగా విద్యాశాఖ అధికారులు తెలియజేశారు. వీరికి శనివారం రోజున జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీలను డిఈఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది అమరేష్, రామాంజనేయులు, భాస్కర్, ఇస్మాయిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పతకాల పంట పండించిన 'మాకొడికి' విద్యార్థులు...

**ఒకేసారి 15 పతకాలతో జైత్రయాత్రజూడో లీగ్ లో మాకొడికి పాఠశాలకు పతకాల జోరుశిరీష శిక్షణలో 'గోల్డ్' కొట్టిన విద్యార్థులుఅభినందించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు**



శెట్టూరు, మేజర్ న్యూస్ : క్రీడల్లో పట్టుదల ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చని శెట్టూరు మండలం మాకొడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. బెళుగుప్ప మండలం అంకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిన్న నిర్వహించిన జూడో లీగ్ మ్యాచ్‌ల్లో మాకొడికి పాఠశాల విద్యార్థులు మరో సారి ప్రతిభను కనబరిచి ఏకంగా 15పతకాలను తమ ఖాతాలో వేసుకున్నారు. సిల్వర్ మెడల్స్ 9, కాంస్య పతకాలు 5లభించాయి. మొన్నటి పోటీల్లో 13 పతకాలు సాధించిన ఈ విద్యార్థులు, నేడు ఏకంగా 15 పతకాలు సాధించి రికార్డు మోత మోగిం చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరచడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దిన పిఇటి శిరీషని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిరెడ్డి, ఓబులేశు, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్, నాగభూషణ, రమాదేవి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో నిర్వహణకు పకడ్బందీ చర్యలు

### పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**వైద్యాధికారి డాక్టర్ ఎం పుష్ప, డాక్టర్ ఎం మర్షద్ జహ**



విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలో ఈ నెల 21న ఆదివారం జరిగే పల్స్ పోలియో నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు, చిన్నారుల చుక్కల మందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విడపనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. పుష్ప, డాక్టర్ ఎం. మర్షద్ జహ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద డాక్టర్లు ఎం. పుష్ప, ఎం. మర్షద్ జహ ఎంపీడీవో చల్లా రాధాకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు, ఏవో భాస్కర్ బాబుతో కలిసి పల్స్ పోలియో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ పై అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. రేపు 21వ తేదీ ( ఆదివారం ) నిర్దేశిత బూతులలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ చుక్కల మందు వేయాలన్నారు. ఆరోజు వేయించుకోని పిల్లలను గుర్తించి మరుసటి రోజు 22, 23వ తేదీలలో ప్రతి ఇంటికి తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని సూచించారు. విడపనకల్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1786 మంది పిల్లలు ఉన్నారని, 10 పల్స్ పోలియో బూతులు, రెండు రూట్స్, ఒక మొబైల్, ఒక ట్రాన్సిస్టర్ ఉంటుంది అని డాక్టర్లు తెలిపారు. మండల కేంద్రంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, ఫార్మసీ ఆఫీసర్ సరళ, స్టాఫ్ నర్స్ యోగ లక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ అమృత లత, చిన్న కంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నూర్ మొహమ్మద్, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన పంపనూరు ఆలయ పాలకమండలి

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని శుక్రవారం ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి స్థానిక శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మతో కలిసి దేవాలయ అభివృద్ధికి సహకరించమని విజ్ఞప్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. దేవాలయం పునర్నిర్మాణం కోసం రు.14.50 కోట్లతో అంచనాలు తయారు చేయించామ న్నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తో కలిసి పాలకమండలి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి ఆలయ పునర్ నిర్మాణ విషయం తీసుకువెళ్లారు. రాప్తాడు మండలం పండమేటి వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి సుమారు రు. 3 కోట్ల నుంచి రు.6 కోట్ల నిధులు మంజూరు గురించి కూడా ఎమ్మెల్యే పరిటాల సునీత దేవాదాయ శాఖ మంత్రి కి వివరించారు.(శ్రీదేవి, భూదేవి దేవాలయాలు నిర్మాణం, ఫ్లోరింగ్, మండపం నిర్మాణానికి). ఆత్మకూరు మండలం, పంపనూరు దేవస్థానం అభివృద్ధి పనులకు సుమారు రు.14 కోట్ల వరకు నిధులు మంజూరు గురించి, అలాగే రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో రాప్తాడు మార్కెట్ యార్డ్ కోసం స్థలం, అనంతపురము రూరల్ మండలం, కక్కలపల్లి టమోటా మార్కెట్ యార్డ్ కోసం స్థలం కేటాయించడం గురించి విజ్ఞప్తి చేశారన్నారు. అలాగే నియోజకవర్గంలోని 6 మండలాలలో భజన మందిరాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్టు ద్వారా సహకరించమని విజ్ఞప్తి చేశారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. స్థానికంగా ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి దాతలను ఆహ్వానించి వారి సహకారం కూడా తీసుకొని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేయవలసిందిగా మంత్రి సూచించారన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ , ఎస్ ఈ శేఖర్, సూపరింటెండెంట్ విజయ శేఖర్ రెడ్డి లను కలిసి ఆలయ నిర్మాణ ప్రతిపాదనలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత, పంపనూరు ఆలయ అధ్యక్షులు గుట్టూరు వేణుగోపాల్ రెడ్డి, ఈవో బి. బాబు పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి (పిడిఓ) ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్దార్ వలిని శు క్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామ టిడిపి నాయకులు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధికి .. సమన్వయంతో పని చేద్దామని టిడిపి నాయకులు పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలిని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## డా. రామసుబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కాపు రామచంద్రారెడ్డి





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్: అనంతపురం పట్టణం నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా ఫౌండర్ డాక్టర్ వై రామసుబ్బయ్య ఉదయం మృతి చెందారు.. విషయం తెలుసుకుని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, రాయదుర్గం మాజీ శాసనసభ్యులు , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎం.సీ మెంబర్ కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా చైర్మన్ శ్రీ కాపు భారతి వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం చైర్పర్సన్ శ్రీమతి కాపు భారతి, మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్టేట్ ఎం.సి సభ్యులు కాపు రామచంద్ర రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ జీ. లక్ష్మణ ప్రసాద్, జనార్ధన్, ఆలంబన జనార్దన్, సుధీర్ ఇతర రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ అంబికా జన్మదిన వేడుకల్లో బండికిష్టప్ప



రాయదుర్గం, మేజర్ న్యూస్: అనంతపురం ఎంపీ అంబికాలక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల సందర్భంగా శు క్రవారం పాల్గొని శుభాకాంక్షలు తెలిపినట్లు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు ఎన్. బండి కిష్టప్ప తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న అంబికా లక్ష్మీనారాయణ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. శుభాకాంక్షలు తెలపడానికి ఆయన వెంట వెళ్లిన వారిలో వాల్మీకి సంక్షేమ సేవాసమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారు రాజప్ప, మీడియా సలహాదారు బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్దలింగప్ప, న్యాయవాది జాన్సన్, గొల్లగోపాల్ తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం




**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్** హిందూపురం, 2025వ సంవత్సరానికి సంబంధించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో ముగిసింది.మండలంలోని ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు తమ మార్గదర్శక ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో హాజరై, విజ్ఞాన ఆవిష్కరణలు ప్రదర్శించారు. న్యాయ నిర్ణేతలు ఏడు అంశాల్లో ఎనిమిది మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయురాలిని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశారు.విజేతలు ఇలా ఉన్నారు:సస్టైనబుల్ అగ్రికల్చర్: జి. నిత్యశ్రీ (అంబేద్కర్ గురుకులం)వేస్ట్ మేనేజ్‌మెంట్: కుసుమిత (జెడ్‌పీహెచ్ఎస్, రాచపల్లి)గ్రీన్ ఎనర్జీ: పి. శబరీష్ (జెడ్‌పీహెచ్ఎస్, కోటిపి)ఎమర్జింగ్ టెక్నాలజీ: నందకిశోర్ (ఓరియంటల్ హై స్కూల్)మాథమెటికల్ మోడల్లింగ్: సహారా (జెడ్‌పీహెచ్ఎస్ గర్ల్స్, ముదిరెడ్డిపల్లి)హెల్త్ & హైజీన్: తనూజ శ్రీ (అంబేద్కర్ గురుకుల పాఠశాల)వాటర్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్‌మెంట్: బి. మానస (జీజీహెచ్ఎస్, హిందూపురం)ఉపాధ్యాయుల విభాగం: పి. శోభ (జెడ్‌పీహెచ్ఎస్, సంతేబిదనూర్)హిందూపురం మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ఓరియంటల్ హై స్కూల్ హెడ్‌మాస్టర్ పెన్నోబులంలు విజేతలను ప్రకటించారు. వీరు జిల్లా స్థాయి ప్రదర్శనకు హాజరు కావాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఈనెల 21 ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వాధికారి భాను ప్రకాష్ నాయక్,కమల్ రోహిత్ తెలిపారు. చిన్నారులకు పోలి యో చుక్కలు వేయించి వారి నిండు జీవితాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. పల్స్ పోలియో విజయవంతం చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి.. సిఐ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** విద్య ద్వారా నే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తద్వారా తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు వస్తాయని సీఐ నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థుల భవిష్యత్తు విద్య ద్వారానే మెరుగవుతుందని ప్రతి విద్యార్థి కొత్త , విషయాలు నేర్చుకుని చదువులో ముందుకెళ్లాలన్నారు. అలాగే క్రమశిక్షణతో విద్యార్థుల చదువు పురోభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం, సీఐ, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పిట్ట శివశంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మధుమేహం వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మధుమేహం వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సంతోష్, రమేష్ సూచించారు. శుక్రవారం స్థానిక స్థానిక కార్యాలయం లో వెలుగు కార్యాలయంలో అధికారులు, తిమ్మమాంబ మండల సమాఖ్య లీడర్ల ఆధ్వర్యంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, వయస్సు పైబడిన వారు వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోని వ్యాయామం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏపీఎం వెంకటనారాయణ సీసీలు బాబాసాహెబ్, బాబ్జాన్, రెడ్డప్ప, ఇస్మాయిల్, యానిమేటర్స్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హాలో బహుజన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి



**మడకశిర, రూరల్ న్యూస్:** డి ఎచ్ పి ఎస్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జనవరి 31వ తేదీన్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం నీలకంఠా పురంలోని మాజీ మంత్రివర్యులు ఎన్ రఘువీరా రెడ్డి స్వగృహంలో వారి చేతుల మీదుగా చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ధర్న యొక్క ముఖ్య ఉద్దేశం పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవడం సరైన మార్గమని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావాయ్ పై దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలన్నారు., దేశ వ్యాప్తంగా ఈవీఎంలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలన్నారు.. బీజేపీ అధికారంలోనికి వస్తే విదేశాలలో దాగి ఉన్న నల్ల ధనాన్నీ తిరిగి తెచ్చి ప్రతి భారతీయుడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానన్న మాటను నిలుపుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల విదేశీ విద్యకు బడ్జెట్లో ప్రత్యేకంగా లక్ష కోట్ల విధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ సంస్థలైన, ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్. రైల్వే, ఉక్కు కర్మాగారం.ఓడ రేవులను యాదవిధిగా ప్రభుత్వాలే నిర్వహించాలన్నారు. భారత దేశంలోని 29 రాష్ట్రలలో ఎస్సీ లకు విద్య,ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో రిజర్వేషన్లను 30 శాతానికి పెంచాలని మరియు ప్రైవేట్ రంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ లకు రిజర్వేషన్లను అదనంగా కల్పించాలన్నారు.,ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేయాలన్నారు.కొత్తగా తెచ్చిన లెబర్ కోడ్ లను రద్దు చేసి యదావిధిగా కొనసాగించాలని. కోరుతూ చలో ఢిల్లి కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగిందన్నారు.కావున పై తెలిపిన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ధర్నా కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం నుండి బహుజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ, ఇనగలూరు హనుమంత రాయుడు,రంగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం మార్పుపై 22న జిల్లా వ్యాప్త

# నిరసనలను జయప్రదం చేయండి

**-జిల్లా వామపక్ష పార్టీల నాయకులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట సవరణలకు వ్యతిరేకంగా ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనల పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాలలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి ,ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి వేమన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వామపక్షాల ఒత్తిడి ఫలితంగా 2004లో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇప్పుడు దీని మౌలిక స్వభావాన్ని ఎన్డీఏ సర్కార్ మారుస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అండ్ ఆజ్ విక్ మిషన్ పేరుతో ఈ పథకానికి రామ్ రామ్ పలుకుతుందని విమర్శించారు.పని హక్కుగా ఉన్న చట్టాన్ని మార్చి ఒక సాధారణ పథకంగా అమలు చేయనున్నదని దయబట్టారు.వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ఆధారంగా ఉపాధి కల్పించే విధానాన్ని మార్చి అవసరాన్ని బట్టి పనులు కల్పించడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీరం చేయడమేనని వ్యాఖ్యానించారు.పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పడం ప్రజలను మభ్య పెట్టేందుకేనని వామపక్ష నాయకులు విమర్శించారు. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నమన పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారని వివరించారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించాలని, వ్యవసాయ పనులు సమయాలలో 60 రోజుల ఉపాధి నిలుపుదల వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని లభించడం లేదని వెల్లడించారు. దీంతో భూస్వాములపై ఆధారపడే పరిస్థితి వస్తుందని ఇది గర్హనియమన్నారు. కొత్త బిల్లు వల్ల రాష్ట్రాలపై రాష్ట్రాలపై వేలకోట్ల అదునపు భారం వేస్తున్నారని ఏటా నాలుగు వేల కోట్లు అదునపు భారం రాష్ట్రంపై పడునుందని వామపక్ష పార్టీల నాయకులు తెలిపారు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమి పార్టీలను డిమాండ్ చేశారు. ఈనెల 22న నిరసన కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు మేధావులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు.




## పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం పై అవగాహన

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అపర్ణ ఈనెల 21వ తేదీ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం పై సిబ్బందికి అవగాహన కల్పించారు. డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్క చిన్నారికి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు ఐదు సంవత్సరాల లోబడిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తే పిల్లలకు వికలత్వం, క్షయ వ్యాధి, పిల్లలకు బుద్ధి మాందిత్వం, అరికట్ట వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న తల్లిదండ్రులు మీ పిల్లలను మీ గ్రామ పంచాయతీ స్థానిక సచివాలయాల్లో గాని హైస్కూల్లో గాని ప్రభుత్వ భవనాల్లో 21వ తేదీ ఆదివారం మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోవాలని, ప్రభుత్వ హాస్పిటల్ నుంచి బస్టాండ్ పురవీధులు కూడా మానవ హరి ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సి హెచ్ ఓ ఫక్రుద్దీన్, హాస్పిటల్ ఇన్చార్జి ఇర్ఫాన్ భాష, సిహెచ్ఐ కార్తీక్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చాంద్ బాషా, సూపర్వైజర్ నాగమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మత స్వేచ్ఛను ఉల్లంఘించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ క్షమాపణ చేప్పలి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** మత స్వేచ్ఛను ఉల్లంఘించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ క్షమాపణ చెప్పాలని సిపిఐ నాయకులు, ఇతర పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గుంతకల్ పట్టణంలో బి.టి పక్కిరప్ప భవనంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్, సహాయ కార్యాదర్శి ఎస్ఎండి గౌస్ ఆధ్వర్యంలో సెక్యులర్ భారతదేశంలో వివిధ కట్టు, బొట్లు ఉన్న సాంప్రదాయాలను గౌరవించాలి అని శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్, సీపీఐ రాష్ట్ర సమితి సబ్యులు బి.గోవిందు హాజరై వారు మాట్లాడుతూ.. మూడు రోజుల క్రితం,బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ డిసెంబర్ 16న పాట్నాలో జరిగిన ప్రజా నియామక లేక పంపిణీ కార్యక్రమంలో మహిళా వైద్యురాలు డాక్టర్ నుస్రత్ పర్వీన్ హీజాబ్ (నిఖాబ్, ముసుగు) ను 1000, మందికి పైగా కొత్తగా నియమాతులైన ఆయుష్ వైద్యులకు ప్రజా నియామక లేఖలు పంపిణీ చేసే అధికారిక కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ ఆయన వద్దకు వచ్చినప్పుడు ఆయన ఆమె మొఖం కవచం వైపు సైగ చేస్తూ దాని గురించి అడుగుతూ ఆమె హీజాబ్ ను కిందకు లాగడం చాలా సిగ్గుచేటు అని, అది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అంబికాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పురం బిజెపి నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్:-** అనంతపురం ఎం పీ అంబికా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు కే.వి చలపతి,రామకృష్ణ,రిటైర్డ్ ఎమ్మార్వో శివ కుమార్ తదితరులు శుక్రవారం అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూపురం గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎదిగిన స్థానిక నాయకులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మరిన్ని సేవా కార్యక్రమాలకు ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణను కలిసిన శిరీశాల రాంబాబు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను శుక్రవారం ఆయన నివాసంలో బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా నాయకులు శిరిశాల రాంబాబు పుష్పగుచ్చాలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల కులస్తులకు.. ఏ కులము సర్టిఫికెట్ లేక.. విద్యార్థులు, ఉద్యోగాల అంశంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని మందకృష్ణను రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు తాటికొండ నారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల, దస్తగిరి తాటికొండ కొండయ్య, శిరిశాల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి ఘన నివాళి



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రాగే లింగనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘువీరారెడ్డి వీరాభిమాని జక్రియ సాబ్ శుక్రవారం మృతి చెందడంతో మాజీ మంత్రి మాజీ పిసిసి అధ్యక్షుడు సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చాడు. ఆయన లేని లోటు పార్టీకే కాదు వ్యక్తిగతంగా నాకు తీరని దని రఘువీరారెడ్డి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకేష్,నాయకులు నరసే గౌడ, మాజీ సర్పంచ్ వనేష్ గౌడ, రాజన్న బి టి వన్నే ష్, దేవరాజు,లేత్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో మండల స్థాయి శాస్త్ర ప్రదర్శన కార్యక్రమం



**గుడిబండ మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలోని రవీంద్ర కాన్వెంట్ పాఠశాలలో మండల స్థాయి శాస్త్ర ప్రదర్శనను నిర్వహించారు. మండల విద్యాధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రూపొందించిన శాస్త్ర ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ ప్రదర్శనలో రాయపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, మందలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, మొరుభాగల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, మద్దనకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి విద్యార్థులు ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో ఉత్తమ ప్రదర్శనలుగా ఎంపిక చేసిన విద్యార్థు లను ఎంపికైన విద్యార్థులు రేపు డిసెంబర్ 20/12/2025 బుక్కపట్నం లోని డైట్ కళాశాలలో నిర్వహించనున్న జిల్లా స్థాయి శాస్త్ర ప్రదర్శనలో పాల్గొంటారు.

## నారాయణ పురంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించిన కూడేరు యం పి పి నారాయణ రెడ్డి

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం పి నారాయణ పురం గ్రామ పంచాయతీ ఎంపీపీ యం నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రచ్చ బండ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిధిలుగా పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ కన్వీనర్ కురుబ రామచంద్ర జోనల్ ఇంచార్జి కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి తోపుదుర్తి రామాంజినేయులు ముద్దలాపురం. సర్పంచ్ ధనుంజయ మాజీ సర్పంచ్ సుబ్బర శ్రీధర్ హాజరు అయినారు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది పార్టీ కి అండగా ఉండి కష్టపడే కార్యకర్తలు కు మంచి భవిష్యత్తు ఉంటుంది అని తెలిపినారుఅందరి ఆమోదం తో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ పంచాయతీ కమిటీ గ్రామ పార్టీ అధ్యక్షులు : కె నాగేశ్వర రెడ్డి.ప్రధాన కార్యదర్శిలు:కె నారాయణ రెడ్డి.వి హరినాథ రెడ్డికమ్మే వెంకటేష్.మురళి.పి రామకృష్ణ రెడ్డి కార్యదర్శులు.వి హనుమంతరెడ్డి.సుబ్బర ఎర్రిస్వామి.లక్ష్మినారాయణ రెడ్డికె శివారెడ్డికమిటీ సభ్యులు:రాకెట్ల శివానంద రెడ్డితాటిగొట్ల హనుమంతరెడ్డిఅక్కులన్నకమ్మే రామాంజినేయులువి రామచంద్రారెడ్డి ఆదినారాయణ అనుబంధ విభాగం అధ్యక్షులు రైతు విభాగం అధ్యక్షులు:వి



మాధవ రెడ్డిరైతు ప్రధాన కార్యదర్శిలు :నాగిరెడ్డిముత్యాలు రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు:సుబ్బర శ్రీధర్య వజన విభాగం అధ్యక్షులు:అసాదు రాజు.స్టూడెంట్ విభాగం :సాయికుమార్.సోషల్ మీడియా:పవన్ కుమార్ రెడ్డి.ఎస్ సి సెల్ విభాగం:జర్రి పోతుల ముత్యాలు.వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ వైస్ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి మాధవ రెడ్డి సుబ్బర శ్రీధర్ వైస్సార్సీపీ నాయకులు అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరులిఉరవకొండ మాజీ ఎం మ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో పి నారాయణ పురం గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై.. భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు

### - ఏఐవైఎఫ్ అవగాహన సదస్సులో వక్తలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యువత యుక్త వయసులో మత్తు పదార్థాలకు బానిసై.. బంగారు భవిష్యత్తును అంధకారంలో నెట్టుకోవద్దని వక్తలు సూచించారు. ఏఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో పాతూరు ప్రాంతంలో నంబర్ 1 జూనియర్ కాలేజి , నెం.2 పాఠశాలలో విద్యార్థులకు గంజాయి వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సీ. మల్లికార్జున, ఎన్. శ్రీరాములు, బి. రమణ ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి వినియోగం యువతలో మానసిక అస్థిరత, ఆరోగ్య సమస్యలు, చదువుపై నిర్లక్ష్యం, ఉపాధి అవకాశాల నష్టం వంటి తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందని వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు, జూనియర్ కాలేజీలను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల మాఫియా యువతను బారిన పడేస్తోందని వారు హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా వెనుక వ్యవస్థాగత లోపాలు, పాలనా నిర్లక్ష్యం కూడా కారణమని పేర్కొంటూ, కేవలం పోలీస్ చర్యలతోనే కాకుండా సమాజం మొత్తంగా అవగాహన, పర్యవేక్షణ, కుటుంబాల బాధ్యత



ద్వారా మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం సాధ్యమని వారు స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు యువతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వాలు మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, విద్యాసంస్థల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు యువతకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే చెడు వ్యసనాల నుంచి యువతను రక్షించగలమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఏఐవైఎఫ్ యువతను చెడు వ్యసనాల నుంచి కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు, ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు, సురేంద్ర బాబు ఉదయ్ కుమార్ బండారు తేజ నంద,ఏర్రప్పా, రియాజ్, సుమంత్, అంజి,అజయ్, సరూన్ తదితరాలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు సఖి సురక్ష స్క్రీనింగ్ ఉచిత పరీక్షలు

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణంలో ని మేళాపురం సర్కిల్ లోని మీ-సేవ సెంటర్ మరియు రహమత్ పురం లోని షాదీమహల్ నందు ఉచితంగా మహిళలకు సఖి సురక్ష స్క్రీనింగ్ పరీక్షలు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులు ఉదయం నుంచి సాయంత్రం ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రెండు రోజుల పాటు జరిగే థైరాయిడ్, షుగర్, విటమిన్ లోపం, సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ఎనీమియా, ప్రోటీన్ లోపం, మెంటల్ కౌన్సిలింగ్ వంటి 16 రకాల టెస్ట్ లు మహిళలందరూ చేయించుకొని మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మున్ముందు కూటమి ప్రభుత్వం ఇలాంటి



కార్యక్రమాలు మరెన్నో చేస్తుందని, 5 లక్షల ఆరోగ్య బీమా విలువ గల ఆయుష్మాన్ భారత్ కార్డ్ ఇస్తారని, ఈ కార్డు ద్వారా నెట్వర్క్ ఆసుపత్రి లలో వైద్యము సౌకర్యం కలదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది, మెప్మా అధికారులు, సీ.ఓ.లు, ఓ.బీ.లు, ఆర్పీ లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## హమాలీల సమస్యలపై సివిల్ సప్లై డిఎంకు వినతి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఏపీ పౌరసరఫరాల సంస్థ హమాలి రాష్ట్ర యూనియన్ సిఐటియు అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సివిల్ సప్లై డివిజన్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. అంతకు మునుపు సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు సిఐటియు కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లై గౌరవ అధ్యక్షులు జి ఓబులు, సిఐటి జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని హమాలి యూనియన్ సమస్యలపై చర్చించారు. అనంతరం సివిల్ సప్లై జిల్లా కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇందులో స్వీపర్ బిల్లులు 12 నెలలు బకాయిలు చెల్లించాలని, వాటర్ బిల్లులు బకాయిలు పదవ తేదీలోపు చెల్లించాలని, ఎఫ్ సి షాపు అన్లోడింగ్ బకాయిలు మూడు నెలలు చెల్లించాలని, గోడౌన్ల వద్ద తాగునీరు, నీటి వసతి వసతి కల్పించాలని, స్కూలు, అంగన్వాడి కేంద్రాలకు మధ్యాహ్న భోజన పథకానికి దింపుతున్న సరుకు సైతం దిగుమతి చేసిన చార్జీలను చెల్లించాలని అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై యూనియన్ నాయకులు నాగరాజు కొండన్న శివ జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమే.

### కదరంపల్లి క్రీడాపోటీలో ఎంఈఓల పిలుపు



కుందుర్పి(మేజర్ న్యూస్) ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలుకూడా చాలా అవసరమని మండలవిద్యాశాఖ అధికారులు తిప్పేస్వామి,లక్ష్మీదేవిలు పేర్కొన్నారు.మండల పరిధిలోని కదరంపల్లి ప్రభుత్వపాఠశాల ప్రాంగణంలో 9 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పలురకాల క్రీడాపోటీలతో స్పోర్ట్స్ మీట్ ను ఏర్పాటుచేశారు.ఈకార్యక్రమాన్ని మండల విద్యాశాఖఅధికారిణి-1 లక్ష్మీదేవి,విద్యాశాఖ అధికారి-2 తిప్పేస్వామిలు శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలుకూడా చాలాఅవసరమని,ఆక్రీడలలో గ్రామీణ ప్రాంతవిద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రతితల్లి,తండ్రి వారి పిల్లలకు చదువులతో పాటు క్రీడల్లో ఎదుగుదలకు ప్రోత్సహించాలన్నారు. అల్లాపురం,ఆపిలేపల్లి, కదరంపల్లి,కలిగులిమి, కేంచంపల్లి,మహంతపురం, కుందుర్పి విద్యుత్ కాలనీ, మరియు సౌత్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. వీరికి హై జంప్,లాంగ్ జంప్,పరుగు పందెం,తడలాగుడు,కోకో టెన్నికాయిట్ పలురకాల క్రీడాపోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు ఈకార్యక్రమంలో కుందుర్పి, ఆపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, తిమ్మప్ప, గ్రామపెద్దలు కృష్ణారెడ్డి, వెంకటేష్ రెడ్డి,పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు బొమ్మయ్య ఈరప్ప,శివలింగప్ప,మైలారప్పమంజునాథ్ వివిధ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాలో అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని 12 ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న 11 అంగన్వాడీ కార్యకర్త, 58 ఆయా పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి కే.ప్రమీలారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఖాళీలు పుట్టపర్తి, సి.కె.పల్లి, బత్తలపల్లి, ధర్మవరం, గుడిబండ, హిందూపురం, కదిరి, మడకశిర, నల్లచెరువు, ఓడీ చెరువు, పెనుకొండ, సోమందేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నాయన్నారు. అంగన్వాడి నియామకం కొరకు దరఖాస్తులను ఈనెల 22 నుండి 30వ తేదీ వరకు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో పొందవచ్చునన్నారు. దరఖాస్తులు సమర్పించడానికి ఈనెల 30 చివరి తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తులను సమర్పించి రసీదు పొందాలన్నారు. నిర్ణీత గడువు దాటిన తర్వాత దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా చేపడుతున్నామని, మార్గదర్శకాలలో పేర్కొన్న అర్హతలు, నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఖాళీలకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు సంబంధిత సిడిపిఓ కార్యాలయాలను సంప్రదించవలసినదిగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిష్కారం వేదిక



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలం ప్రజలకు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం గుమ్మగట్ట తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించ బడును ప్రజలకు ఎవైన భూములకు సంబందించిన సమస్యలు మరియు ఇతర శాఖల సమస్యలు ఉన్నచో తహశీల్దారు గుమ్మగట్ట కార్యాలయము నందు అందరూ మండల అధికారులు అందు బాటులో వుండి అర్జీలు స్వీకరించెదరు ప్రజల సౌకర్యార్థం గుమ్మఘట్ట తహశీల్దారు కార్యాలయము నందు పి జి ఆర్ ఎస్-హెల్ప్ డెస్క్" ను ఏర్పాటు చేయడము జరిగినది. మండల స్థాయిలో పరిష్కారము కాని సమస్యలు కొరకు ప్రతి సోమవారం రెవిన్యు డివిజినల్ అధికారి వారి కార్యాలయం కళ్యాణదుర్గం నందు కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించ బడునని తెలియజేయడమైనది, మండల మరియు డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారము కానియెడల, మాత్రమే శ్రీయుత జిల్లా కలెక్టరు అనంతపురము వారు ప్రతి సోమవారం నిర్వహించు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఉపయోగించుకోవలెనని తెలియజేయడమైనది ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో రజక్ వలి తెలియజేశారు.

## గోనబావి గ్రామంలో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

### సేవకులకు,అవసరం ఉన్నవారికి, నిత్యావసర సరుకుల పంపిణీ



గుమ్మగట్ట మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండల పరిధిలోని గోనబావి గ్రామంలో దేవుని కృపలో సువార్తమ్మ పిలిప్పి లేటు స్వగృహమునందు శు క్రవారం షాలేము ప్రేయర్ హాల్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో చేరివచ్చిన సేవకులకు మరియు అవసరతలో ఉన్న వారికి బియ్యం ప్యాకెట్ మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది హైదరాబాద్ ప్రాంతం దైవజనులు సత్యం క్రీస్తోన్% శీ% కాన్ఫరెన్స్ ద్వారా శుభములు చెప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు దేవుని కృపలో వారు ప్రోత్సహించి సహకరించినారు. దేవుని కృపలో సెమీ క్రిస్మస్ శుభ సందర్భంగా భాగంగా దైవజనులు యాకోబు మాట్లాడుతూ క్రిస్మస్ శుభములు తెలియజేస్తూ యేసుక్రీస్తు జననము గూర్చిన మాటలను తెలియజేశారు యేసుక్రీస్తు పాపం లేకుండా జన్మించి పాపం లేకుండా జీవించి పాపం లేకుండా మరణించి తిరిగి లేచాడని సత్యాన్ని గురించి తెలియజేశారు అంతేకాకుండా దేవుని కుమారుడు యేసుక్రీస్తు ప్రభువు తగ్గించుకొని పశువుల పాకలో జన్మించాడు యేసుక్రీస్తు పరిశుద్ధ జననము వలన లోకానికి శాంతి సమాధానము వచ్చినదని దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడు అంటూ బోధించాడు దేవుడు జాలి దయ కనికరము కలిగిన వాడు అని యేసుక్రీస్తు బోధను వివరించారు ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు తదనంతరం క్రిస్మస్ శుభ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజం యేసుక్రీస్తు పరిశుద్ధ జననము స్మరించుకొని సంతోషముతో రానున్న క్రిస్మస్ వేడుకలకు శ్రద్ధ భక్తులతో సిద్ధపడుతున్నారని, యేసుక్రీస్తు ప్రభువు లోకమునకు వెలుగును, శాంతి ని , తెచ్చాడని, శాంతి సమాధానము అందరికి కలుగుజేయు విధముగా ప్రార్థనలు చేయాలని ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ జాన్ పాల్ జాన్సన్ డేవిడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో సమూయేలు చందు ఇస్సాకు తిమోతి డేవిడ్ పాల్ గోనబావి సువార్తమ్మ పిలిప్పిలేట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో చేరిన పలువురు నాయకులు

### - పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



మడకశిర, మేజర్ న్యూస్: ఆగలి మండలం పి. బ్యాడిగేర గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పార్టీని వీడి తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పార్టీలోకి చేరిన నాయకులకు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశంగా మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తెదేపాలో చేరా మన్నారు. గత వైసిపి పార్టీకి కష్టపడిన గుర్తింపు దక్కలేదన్నారు. వైసిపి పార్టీ చేస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఒక నాటకం అని ప్రజల్లో విద్యార్థుల స్పందన కరువైందని సాక్షి పత్రికలో ప్రచారం మాత్రం చేసుకుంటున్నారే తప్ప వైసిపి పార్టీ అవలంబిస్తున్న విధానాలను కార్యకర్తలకు నచ్చడం లేదన్నారు. వైసీపీ పార్టీలో ఉంటే మనుగడ ఉండదని గ్రహించి గ్రామాలలో ఉన్న సమస్యలను అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవాలంటే కూటమి ప్రభుత్వం లో చేసుకోవచ్చని భావించి తెలుగుదేశం పార్టీ లో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో ఆగలి జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కించప్ప, కో క్లస్టర్ శివన్న, రాజు గౌడ, కిష్టప్ప, అంజప్ప హనుమప్ప, నాయకులు శివన్న ,బళ్లి రాజప్ప ,నాగరాజు, లింగప్ప కొల్లారప్ప ,హనుమంత ,రాయప్ప అశ్వత్ ,లింగరాజు, నాగేంద్ర అజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం మార్పుపై ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలతో దేశవ్యాప్త ఆందోళన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఉపాధి హామీ చట్టంలో మార్పుపై తీసుకున్న నిర్ణయానికి వామపక్షాలు, ప్రతిపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 22న దేశ వ్యాప్తం ఆందోళన చేపడతామని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు శ్రీ సత్య జిల్లా కేంద్రంలో శుక్రవారం పుట్టపర్తి గణేష్ కూడలిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని పేరు మారుస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని,గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించాలని, కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా నాయకులు నల్ల రిబ్బన్లు కళ్లకు కట్టుకొని ఆందోళన చేశారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు జి ఓబులు జిల్లా కార్యదర్శి, రామకృష్ణ, మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లులో చట్టాన్ని సవరించి ఉపాధి హామీ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా చట్టాన్ని సవరించిందని, అందుకోసం సిపిఎం పార్టీ పార్లమెంటులో దీనిని తెలిపిన ఈరోజు దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్నాం మహాత్మా గాంధీ అంటే ఎందుకు బీజేపీకి సరిపోదని దేశమంతా మహాత్మ గాంధీ దేశంలోని కాక ప్రపంచంలో కూడా నచ్చదగిన వ్యక్తిని గాంధీని చంపిన వ్యక్తి ఆర్ఎస్ఎస్ వ్యక్తిని హిందూ రాజ్యం ఏర్పాటు చేయాలని, బిజెపి ప్రయత్నాలు సాగిస్తుందని, మనది సెక్యులార్ దేశమని 6000 కులాలు 600 మతాలు జీవిస్తున్న దేశమని , అన్ని మతాలు కులాలు బుర్రకథ బ్రతకడానికి సర్వహక్కులు ఉన్నాయని, ఉపాధి హామీ పథకంలో గతంలో కేంద్రం వాటా 90% రాష్ట్రం వాటా 10 శాతం ఉండేదని కానీ నేడు రాష్ట్రాలు వాటి 40 శాతం చేశారని, వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు వ్యతిరేకించలేదని ఈరోజు బిజెపి నిర్ణయాలను ప్రజలు నష్టపోతున్నారని అంబానీ లబ్ది కోసం బిజెపి ప్రభుత్వం తహతకలాడుతుందని ఈ పథకాన్ని నేడు మామూలు పథకంలా మార్చిందని ఈ పథకం ఎప్పుడైనా ఎత్తివేయుచునని 125 రోజులు కూలి దినాలు పెంచామని చెబుతుందని, దాని వలన ఎలాంటి ప్రయోజనం లేదని వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం 2005లో ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లాలోని రైతులు ఆత్మహత్యలు,వలసలు నివారించడం కోసం ప్రవేశపెట్టిందని దీనిని పార్లమెంట్లో చట్టాన్ని చేసినరని దీనివల్ల అనేక ప్రయోజనాలు కలిగాయని, అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వియోగం చేసి ఈ చట్టం విధివిధానాల ప్రకారం 15 రోజుల్లోపు పనులు కల్పించకపోతే ప్రభుత్వం పైనే కోర్టుకు వెళ్లే ఆస్కారం కల్పించారని తెలిపారు. అందుచేతనే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందుకోసం సిపిఎం, సిఐటియు, రైతు సంఘం,, వ్యవసాయ కార్మిక సంఘం, అన్ని ప్రజా సంఘాలతో కలుపుకుని ఆందోళన చేపడతామని తెలిపారు. అన్ని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ఈనెల 22వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఈ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేసి తిరిగి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. గ్రామీణ కూలీలకు కేంద్ర ప్రభుత్వం మోడీ చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించారని. పని దినాలు 100 రోజుల నుండి 125 దినాలకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్య పెట్టేందుకే మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని, ఇప్పటికే యంత్రాలు పెంచి కూలీల డిమాండ్ తగ్గించారు. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలిపారు మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంట్లో దీనిని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్,జంగాలపల్లి పెద్దన్న, హరి, లక్ష్మి నారయణ,నాయకులు రామచంద్ర, బ్యాల్ల ఆంజి, పైపల్లి గంగధర్,ముత్యాలు,సిద్దు నాగరాజు,షాబాన, రామదేవి, పెనుకొండ నాగారాజు, తదితరులు పాల్గొన్నారు.

## 21న వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

### పిలుపునిచ్చిన మెట్టు క్యాంపు కార్యాలయం

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా 21వ తేదీ ఆదివారం జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన వెలువరించింది. సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని వినాయక సర్కిల్ లో కేక్ కటింగ్ చేసి, 10.30 గంటలకు తేరు బజార్ లోని వాసవి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రామాంజినేయులు తెలిపారు. కావున ఐదు మండలాల వైఎస్సార్సీపీ నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సురేరే ఉర్దూ మహోత్సవం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ఏపీ ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేసి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఉర్దూ మెయిన్ స్కూల్ ఎదుట సురేరే ఉర్దూ మహోత్సవం, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరుల బిస్మిల్లా అష్ఫకుల్లా ఖాన్, బిస్మిల్లా రాంప్రసాద్ వర్ధంతి సందర్భంగా అమరవీరులకు ఘన నివాళి అర్పించి ర్యాలీ నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమం లో స్వచ్ఛ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను , మున్సిపల్ చైర్ పర్సన్ భర్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కె ఎస్ బహావుద్దీన్, బిజెపి రాష్ట్ర దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి తలుపుల గంగాధర్, కదిరి ఉర్దూ అకాడమీ, లైబ్రరీ నిర్వాహకులు హాఫిజ్, షామీర్ భాష, అశ్వక్ బాషా, సంజీ దా సిద్ధికి, అల్లాబకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు సి ఏ ఇస్మాయిల్, బండారు మురళి, మహబూబ్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు హైదర్, షానవాజ్, బాబాబై, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల నూతన కన్వీనర్ కు సన్మానం



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల మండల తెలుగుదేశం పార్టీ నూతన కన్వీనర్ గా మేడాశంకర్ ఎన్నిక కావడం జరిగింది. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రకాష్ నగర్ కాలనీ యూత్ నూతన కన్వీనర్ ను అభినందనలు తెలియజేశారు. ఆపై కన్వీనర్ కు దృశ్యాలు కప్పి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎంపీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు

## తెలిపిన బుల్లెట్ లింగమయ్య



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంపీ పుట్టినరోజు పురస్కరించుకొని అనంతపురం రూరల్ పరిధిలో ఉన్న కురికుంట ఆశ్రమంలో అంధుల కు బెడ్ షీట్లు, పాలు,బెడ్లు, పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేకమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజులు ఎంపీ మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఆ దేవుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికులపై

# లాఠీచార్జ్ అమానుషం




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** నెల్లూరులో మున్సిపల్ కార్మికుల పై జరిగిన పోలీసులు జరిపిన లాఠీచార్జ్ అమానుషమని, పుట్టపర్తి మున్సిపాలిటీ మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ సిఐటియు మండల గంగాధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మున్సిపల్ కార్మికులు గత జులైలో జరిగిన సమ్మె సందర్భంగా మునిసిపల్ అధికారులు, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడమే గాక గురువారం మున్సిపల్ కార్మికులపై పోలీసులు లాఠీచార్జి చేయడం దుర్మార్గపూరితమైన చర్య, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నమనీ పోలీస్ లాఠీచర్జీలో ప్రతిమ, నాగేశ్వరరావు లు తీవ్రంగా గాయపడగా మరో పదిమందికి గాయాలయ్యాయనీ పైగా నెల్లూరులో అరెస్ట్ చేసిన మున్సిపల్ కార్మికులను బస్సుల్లో కుక్కి నగరానికి దూరంగా 25 కిలోమీటర్ల లో ఉన్న ముత్తుకూరు తీసుకు వెళ్తూ మగ పోలీసులు మహిళా కార్మికులపై దాడి చేసి కొట్టడం అనాగరిక చర్యగా అభివర్ణిస్తున్న మని రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మంత్రుల సబ్. కమిటీ పేరుతో కాలయాపన చేయడం కార్మికులను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. గత జులైలో జరిగిన సమ్మె సందర్భంగా సమ్మె కాలం జీతం చెల్లించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగీకరించారని జూలై 22వ తేదీ మున్సిపల్ మంత్రి డాక్టర్ పి నారాయణ అధికారులు తెలిపారు. కానీ నేటికీ సమ్మె కాలం జీతం చెల్లించలేదనీ రాష్ట్రవ్యాప్తంగా ఆప్కాస్ ద్వారా 60 ఏళ్లు నిండిన వారందరిని బలవంతంగా పదవీ విరమణ చేయిస్తున్నారు. గతంలో 2023 , 2024 లో జరిగిన 17 రోజుల సమ్మె సందర్భంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపు, సంక్షేమ పథకాలు అమలుకు నాడు ప్రభుత్వం రాతపూర్వక అగ్రిమెంట్ చేసింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, గ్రాట్యుటీ చెల్లింపు, బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని గత 16 నెలలుగా ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ పెడచివని పెడుతోందనీ. ఈ సమస్యలు పరిష్కరించాలని గత 40 రోజులుగా నెల్లూరులో మున్సిపల్ కార్మికులు శాంతియుత పద్ధతుల్లో పోరాటం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుండా కాలయాపన చేయటం వల్ల గత రెండు రోజులుగా సమ్మె బాట పట్టారు ఈ నేపథ్యంలో గురువారం కార్మికులు నిర్వహించిన నిరసన కార్యక్రమం సందర్భంగా పోలీసులు కార్మికులపై విరుచుకుపడి లాఠీ చార్జి చేసి పలువురిని గాయపరిచారు. నిర్బంధాలతో పోరాటాలను, ఉద్యమాలను అణచాలనుకోవడం ప్రభుత్వ అవివేకం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసేందుకు అవసరమైన జీవోలను విడుదల చేయాలి.. డిసెంబర్ నెలలో జరుగుతున్న క్రిస్టమస్ , నూతన సంవత్సర పండుగలు ఉన్నందున సమ్మె కాలం జీతం చెల్లింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నము. ఈకార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, సాయి,రామయ్య, నరసింహులు, రామాంజినేయులు, రాందాసు,వెంకటేష్ బాబయ్య,రమణ, రమేష్,గణేష్ నాగరాజు తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు వినతులు అందజేసిన ప్రజలు



**కదిరి , మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో పుల్లప్ప అధ్యక్షతన ప్రజా దర్బార్ కార్యక్రమాన్నినిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు.పంచాయతీ పరిధిలోని ప్రజలు తమ సమస్యలపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి వినతుల రూపంలో తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్ ప్రతి వారం ప్రజా దర్బార్ ను నిర్వహించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పంచాయతీ పరిధిలో ప్రస్తుత ప్రభుత్వంలోని చాలా సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు మంజూరు చేయాలని అంగన్వాడి కార్యకర్తలు కోరుతున్నారని, పంచాయతీలోని అంగన్వాడి కేంద్రాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే హమాలి కాలనీకి గతంలోనే రోడ్డు మంజూరు చేయాలని కోరారని, సిమెంట్ రోడ్డు నిర్మించామని అలాగే స్మశాన వాటిక కి స్థలం మంజూరు చేయాలని కోరాలని యావత్ సెంట్లు స్థలాన్ని మంజూరు చేస్తు న్నామని, తాసిల్దార్ వెంటనే మంజూరు చేస్తారని స్థానిక నాయకులు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్నగారిపల్లికి చేద్దాం గతంలో రోడ్డు సమస్య ఉండేదని దాన్ని పరిష్కరించామని, ప్రస్తుతం స్మశానవాటిక, రహదారి సమస్య ఉందని ఫిర్యాదు చేశారని సమస్యల పరిష్కారానికి చేపడతామని పేర్కొన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే వెళ్లి వారిని కలిసి వారి నుంచి వినతులు స్వీకరించి అక్కడికక్కడే పరిష్కారం సైతం చేయడం జరుగుతోందని పేర్కొనడం జరిగింది. కుమ్మర వాండ్లపల్లి లో నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీకృష్ణ, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, రూరల్ కన్వీనర్ హరి, నాయకులు చెన్నకేశవులు, కె ఎస్ బాహావుద్దిన్, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, ఇతర నాయకులు అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## లక్కీ డ్రా బహుమతి అందజేత

**కదిరి ,మేజర్ న్యూస్ :** పట్టణంలోని ముత్తూట్ ఫిన్ కార్పో బంగారుపై రుణాలు తీసుకున్నవినియోగదారులకు బ్రాంచ్ శాఖ నందు శుక్రవారం లక్కీ డ్రా నిర్వహించినట్లు మేనేజర్ నరేష్ తెలిపారు. నవంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 19వ తేదీ వరకు బంగారు రుణాలు తీసుకున్న కస్టమర్ల పేరుపై కంపెనీ లక్కీ డ్రా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ లక్కీ డ్రా నందు పట్టణానికి చెందిన కె.శ్వేత ఎంపీక కాగా ఏరియా మేనేజర్ నాగరాజు కదిరి బ్రాంచ్ మేనేజర్ నరేష్లు డిన్నర్ సెట్ మీ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మమత, రసిక భాను ,హుస్సేన్ గంగాధర్, మారుతి, పీరా నాయక్ పాల్గొన్నారు.





## జోనల్ లెవెల్ జూడోవిజేతగా ఎర్రగుంట విద్యార్థులు.

**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఆర్డిటి జూడో జోనల్ లెవెల్ విజేతగా మండలపరిధిలోని ఎర్రగుంట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు గెలుపొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేష్,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. బెలుగుప్ప మండలం అంకంపల్లిలో గత మూడురోజుల నుండి ఆర్డిటి జోనల్ లెవెల్ జూడోపోటీలు నిర్వహించారు.వాటిలో పాల్గొన్న ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు జోనల్ జూడో ఛాంపియన్షిప్ తో పాటు, బాలికలు ఎనిమిది గోల్డ్ మెడల్,ఒక సిల్వర్ మెడల్ కైవసం చేసుకోగా, బాలురు రెండు గోల్డ్, రెండు సిల్వర్ మెడల్,ఒక బ్రాంచ్ మేడల్ ను సాధించినట్లు వారు తెలిపారు. విద్యార్థులు క్రీడావిజయం పట్ల పాఠశాలసిబ్బంది,గ్రామ ప్రజలు,పాఠశాల విద్యార్థిల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్ టీ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గంగాధర్ రెడ్డి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎంపిక గురువారం విజయవాడలో రాష్ట్ర అధ్యక్షుడు జాలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జంషీద్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి కదిరికి చెందిన ఉపాధ్యాయుడు చిర్రపు గంగాధర్ రెడ్డిని రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎంపిక చేశారు. వారు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఉపాధ్యాయుల సమస్యలపై స్పందిస్తూ, సంఘానికి చేసిన సేవలను గుర్తించి ఎన్నుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తు లో కూడా సమస్యలపై స్పందిస్తూఉపాధ్యాయుల సమస్యలపై పోరాడతామని తెలిపారు. ఉపాధ్యా యులకు బోధనేతర కార్యక్రమాలను అప్పగించరాదని, టెట్ విషయంలో ప్రభుత్వం స్పందించి, టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డీఏలు, ఐఆర్, ఇవ్వాలని, పీ ఆర్ సి కమిటీ వేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన ఎంపికకు సహకరిం చిన కల్పలతారెడ్డి కి, రాష్ట్ర,జిల్లా నాయ కులకు ధన్యవాదాలు తెలిపారు. వీరి ఎంపికపై ఎన్పీ కుంట వై ఎస్ ఆర్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆంజనే యులు నాయక్, శివయ్య, వెంకటరామిరెడ్డి, శంకర్ రెడ్డి, పూర్ణానంద రెడ్డి, ఆనంద్ నాయక్, ఆనంద రెడ్డి, యలగలవంక ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు రఘురామ్, శ్రీనివాసులు, సత్యనారాయణ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శంకర్ నారాయణ రెడ్డి, సూరిబాబు, చిత్తప్ప, వనజ, రజని, వెంకటేష్ నాయక్ తదితరులు అభినందించారు.

## ఘనంగా సైనిక్ వెల్ఫేర్ ఫ్లాగ్ డే

### గవ్వల సుబ్బయ్య దేశం కోసం అందించిన సేవలను మరవలేనివి



**నార్పల మేజర్ న్యూస్:** దేశం కోసం వీరమరణం పొందిన సైనికుల సతీమణులైన వీర నారీమణులకు విజయవాడ నుండి లోక్ భవన్ లో శుక్రవారం సైనిక్ వెల్ఫేర్ ఫ్లాగ్ డే శుభసందర్భంగా గవర్నర్ అబ్దుల్లాజీబ్ మరియు హెూం మంత్రి అనిత చేతుల మీదుగా అవార్డులను అందించారు. ఇందులో భాగంగా నార్పల మండల కేంద్రానికి చెందిన గవ్వల సుబ్బయ్య సైన్యంలో హవల్దార్గా విధులు నిర్వర్తిస్తూ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఇందుకుగాను సుబ్బయ్య సతీమణి గవ్వల లీలావతి రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర హెూంశాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా దేశం కోసం చేసిన గవ్వల సుబ్బయ్య హవల్దారుగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ ఆఫీసర్ వినోద్ కుమార్ తో పాటు మాజీ సైనిక ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదానం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్



**నార్పల మేజర్ న్యూస్:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత ప్రియతమ నాయకుడు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్ మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం దుగుమర్రి రోడ్డు స్థానిక ఎస్వి ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. మెగా రక్తదాన శిబిరాన్ని జగనన్న సైనికులందరూ ఈ మెగా రక్తదాన కార్యక్రమంలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరుతున్నాను. రక్తదానం చేసిన ప్రతి ఒక్క జగనన్న సైనికులకు 3 లక్షల ప్రమాద బీమా తో పాటు ఒక ప్రశంసా పత్రం కూడా అందించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా కొరకు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని తీసుకురాగలరని కోరుతున్నాం. నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం .

## సాదా బైనామా వేగవంతం చేసి, రైతులకు న్యాయం చేయడం ప్రభుత్వ లక్ష్యం

### -ఆర్ ఐ విల్సెంట్ పాల్



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాదా బైనామా (రిజిస్టర్ కాని) వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణ గడువును డిసెంబర్ 31, 2027 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన విషయం తెలిసిందే, ఇందులో భాగంగా మండల పరిధిలోని కె శివరం గ్రామ సచివాలయం ప్రాంగణం నందు ఆర్ ఐ విన్సెంట్ పాల్ నేతృత్వంలో సాదా బైనామా గ్రామసభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాత శివరం మంజునాథ్, డీలర్ రమేష్, ఈశ్వరప్ప లు తోటి రైతులతో కలిసి హాజరయ్యారు. పరి మాట్లాడుతూ సాదా బైనామా ద్వారా 2024 జూన్ 15 లోపు కొనుగోలు చేసిన చిన్న, సన్నకారు రైతులు తమ భూమిని రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. అలానే స్టాంప్ డ్యూటీలో మినహాయింపులు లభించనున్నాయి. ఇది రైతులకు పెద్ద ఊరటనిచ్చే అంశమన్నారు. మరియు తాసిల్దార్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తు గడువును 2027 డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని, చిన్న, సన్నకారు రైతులు (చిన్న, సన్నకారు కౌలుదారులు), గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు కొన్నవారు మాత్రమే అర్హులన్నారు. గతంలో 2024 జూన్ 15 వరకు కొనుగోలు చేసిన భూములకు మాత్రమే అవకాశం ఉండేది. దీనివల్ల ప్రయోజనాలు రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీలో మినహాయింపులు లభిస్తాయని తెలిపారు. కొన్ని సాదా బైనామా లబ్ధి పొందాలంటే అర్హతలు కూడా ఉన్నాయని అవి ఆదాయపు పన్ను చెల్లించని వారు, నాలుగు చక్రాల వాహనం లేనివారు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకు ?10,000 లోపు ఆదాయం ఉన్నవారు వంటి షరతులు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ విల్సెంట్ ఫాల్, పంచాయతీ కార్యదర్శి నాగమణి, రెవిన్యూ కార్యదర్శి సత్యరథ, అగ్రికల్చర్ అసిస్టెంట్ శివజ్యోతి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజునాథ్, స్థానిక రైతులు అలానే గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్ వాడీలు సాంకేతిక విజ్ఞానం అలవర్చుకోవాలి

### వేతనాల పెంపుపై ప్రభుత్వం సానుకూలత

### మొబైల్ ఫోన్ల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అంగన్వాడీ టీచర్ల వేతనాల పెంపు పట్ల ప్రభుత్వం సానుకూల ధృక్పథంతో ఆలోచిస్తుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. పట్టణంలోని తన స్వగృహంలో శుక్రవారం ఆయన అంగన్ వాడీ టీచర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల తర్వాత అంతే బాధ్యతగా అంగన్ వాడీ టీచర్లు పనిచేస్తున్నారన్నారు. వారంతా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవాలనే ఉద్దేశ్యంతో మొబైల్ ఫోన్లను ఇవ్వడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలో 323 అంగన్ వాడీ టీచర్లకు, సూపర్ వైజర్లతో కలిసి 338 మందికి మొబైల్ ఫోన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాయదుర్గంలో 17 మిని అంగన్ వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్పు చెందడంతో అనేక మందికి పదోన్నతులు లభించాయన్నారు. అలాగే వేతనాలు పెంచాలనే అంగన్ వాడీ కార్యకర్తల కోరికన ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళతానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం, కణేకల్లు సీడీపీఓలు ఏఎల్. పద్మావతి, నాగమణి, సూపర్ వైజర్లు నాగరత్నమ్మ, జ్యోతిలక్ష్మి, ఈశ్వరమ్మ, గీత, శాంతమ్మ, తిరుపాల్ బాయి తో పాటు అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తితో మెరుగైన ఫలితాలు..

### నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** విద్యార్థులు అనవసరమైన ఆలోచనలు చేయకుండా చదువుపట్ల జ్ఞాపకశక్తి పెంచుకోవడంతో మెరుగైన ఫలితాలు వస్తాయని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి తెలిపారు. శుక్రవారం అనంతపురంలోని ఆదిమూర్తి నగర్ గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు చదువు పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలంటే నిత్యం పుస్తక పఠనం చేసి, చదువుకున్న దానిని అర్థం చేసుకోవాలన్నారు. మహిళలు, విద్యార్థులు అంటే సమాజంలో ఒక విలువ ఉందని, ఈ విలువను కాపాడుకోవడానికి బాధ్యతగా ఉండాలన్నారు. ఒకరిని చూసి మరొకరు అలా ఉండాలనుకోవడం లేనిపోని అనర్థాలకు దారితీస్తాయన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలన్నారు. మనకు సహాయం చేసిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, మంచి మిత్రులను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని వై. మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలి..

### స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి సర్వీస్ రూల్స్ ను పరిష్కారం దిశగా కృషి చేయాలని లేని పక్షంలో అడహాక్ పదోన్నతులు కల్పించాలని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే అధికం కావున వారికి నాణ్యమైన విద్య అందించాలంటే జూనియర్ కళాశాలలో అధ్యాపకులు అవసరం. కావున ప్రభుత్వం స్పందించి జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.

## హత్య కేసు ఛేదించినందుకు ఏ బీసీ డీ అవార్డ్



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** 2024 వ సంవత్సరంలో ధర్మవరం మండలం నాగలూరు గ్రామం, లిపెద్ద వంకలి వద్ద ఒక గుర్తు తెలియని మగ శవం గురించి ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 39/2024 %ఖ/ం% 174 కేసు లో మృతున్ని గుర్తించి, తర్వాత మృతుని మరణం పై అనుమానం వచ్చినందున ఒక సంవత్సరం తర్వాత పూడ్చిన శవాన్ని బయటకు తీసి రీ పోస్ట్ మార్టం చేయించి మృతున్ని చంపిన ఏ 1 %శీ% ఏ 5 ముద్దాయిలను పట్టుకొని వారిని రిమాండ్ చేసిన విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీ జీ పీశ్రీ హరీష్ కుమార్ గుప్తా ఎస్పీ .రత్న, సీఐ.ప్రభాకర్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీ శ్రీనివాసులు, వారి సిబ్బంది బి.చత్రు నాయక్, జి.బాలకృష్ణ కె.అనిల్ కుమార్ లను అవార్డు కింద అభినందించి వారికి నగదు బహూకరించారు.

## ఆక్రమించిన రస్తా సమస్య పరిష్కారం

### పరిష్కారం పునరావృతం అయితే కఠిన చర్యలు తహసీల్దార్ దేవేంద్ర నాయక



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్** :మండల పరిధిలోని టీ. ఎన్ పల్లి పంచాయతీ దిన్నమీదపల్లి గాంధీనగర్ లో రహదారి విషయాన్ని శుక్రవారం స్థానిక తాసిల్దార్ దేవేంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కోలా అంజినప్ప గృహ నిర్మాణానికి రహదారిని ఆక్రమించుకున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో స్థానిక సర్వే రాస్తా విషయాన్ని సర్వేయర్, విఆర్వో తో కొలతలు వేపించి హద్దులు నిర్ధారించారు. గ్రామకంఠం స్థలంలో ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని ఎవరు ఆక్రమించు కోరాదని ఇల్లు లేని వారిని మా దృష్టికి తీసుకొస్తే ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శకుంతల, గ్రామ సర్వేయర్ హర్షవర్ధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సభను విజయవంతం చేయండి

### ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : ఈనెల 21వ తేదీన మండల కేంద్రంలో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున హిందూ బంధువులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి నాగరికత, మార్గ నిర్దేశం చూపిన సనాతన హిందూ పరిరక్షణ, గత వైభవాన్ని పునరుద్ధరించడానికి కుల,మతాలకతీతంగా హిందువులందరూ ఐక్యంగా నిలవాలని ఆయన కోరారు. గత పాలకుల స్వార్థ రాజకీయ ప్రయోజనాల కారణంగా దేశంలో మెజార్టీ వర్గమైన హిందువులు తీవ్రంగా నష్టపోయారని, భవిష్యత్తులో మరింత నష్టపోకుండా హిందూ ధర్మపరిరక్షణకు పాటు పడాల్సిన సమయం ఆసన్నమైం దనిఆయన తెలిపారు. హిందువుల ఐక్యత చాటడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సమావేశా నికి హాజరుకావాలని కోరారు.

## రచ్చబండ,మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను జరుపుకోండి



**అగళి మేజర్ న్యూస్** : మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు నాయకులు ఆదివారం 21వ తేదీన ఆయా పంచాయతీలయందు రచ్చబండ కార్యక్రమం తో పాటు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కూడా ఘనంగా జరుపుకోవాలని వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కావున మండలంలోని 13 పంచాయతీలయందు రచ్చబండ కార్యక్రమము అదే విధంగా జన్మదిన వేడుకలను జరుపుకొని మండల కేంద్రానికి కార్యకర్తలు నాయకులు చేరుకోవాలని కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు.

## వైసిపి కీలక నేత ఫోటో శివ టిడిపిలోకి జంప్



**అగళి మేజర్ న్యూస్**: అగళి మండలం పి. బ్యాడిగెర గ్రామానికి చెందిన మాదిగ దండోరా మాజీ మండల అధ్యక్షుడు ఫోటో శివకుమార్ శుక్రవారం మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తన అనుచరులు 20 మంది కుటుంబాలతో కలిసి పసుపు కండువా కప్పుకొని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మడకశిర నియోజకవర్గంలో వైసిపి పార్టీలో సరైన నాయకత్వం లేకపోవడం వల్లే టీడీపీలోకి చేరినట్లు తెలిపారు. ఒకరి తరువాత ఒకరు సీనియర్లు పార్టీని వీడటం ఇతరులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైసీపీలోనే కొనసాగితే రాజకీయ భవిష్యత్తు అంత కారం లోకి వెళుతుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి అధికార టిడిపిలోకి చేరగా మరికొందరు మాత్రం అటు ఇటు తేల్చుకోలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. రాజకీయ భవిష్యత్తుపై జగన్మోహన్ రెడ్డి నుంచి ఎలాంటి భరోసా రాకపోవడంతో తమ దారి తాము చూసుకుంటామని వైసిపి నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి సైతం దూకుడు పెంచింది. వైసీపీ అసంతృప్త నేతలపై గాలం వేస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నాటికి వైసిపి నేతల్ని చేర్చుకోవాలని టిడిపి భావిస్తోంది. ముఖ్యంగా మండలంలో బలమైన సామాజిక వర్గంగా గుర్తింపు పొందిన కుంచిటిగ వక్కలిగలను ఎక్కువగా ఆకర్షిస్తోంది. దీనిలో భాగంగా వైసిపి ముఖ్యనేతగా ఉన్న కొందరు సర్పంచులతో టిడిపి నేతలు జరుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సర్పంచులతోపాటు పలువురు వైసీపీ అసంతృప్త నేతల్ని కూడా టిడిపిలోకి చేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని సమాచారం.

### ఆర్‌బీఎస్‌కేడీఈఐసీ ఆధ్వర్యంలో ఆర్‌డీటీ సమగ్ర విద్యా ఉన్నత పాఠశాలలో

## 4 డీల ఆధారంగా సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమం

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 19** ఈ రోజు అనంతపురము మండలంలోని పంగల్ రోడ్డులో ఉన్న ఆర్‌డీటీ సమగ్ర విద్యా పాఠశాలలో చదువుతున్న ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల స్థాయి విద్యార్థులందరికీ తల నుండి పాదం వరకు సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో ఉన్న 4డీలు అనగా 1. జన్మతహ లోపాలు, 2. పోషక లోపాలు, 3. వ్యాధులు, 4. అభివృద్ధి సంబంధిత లోపాలుగుర్తించబడినవి. ఈ కార్యక్రమంలో మొత్తం 290 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, అందులోలి ప్రవర్తనా లోపాలు మరియు అధిక చురుకుదనం ఉన్న వారు 31 మంది,లి దంత సంబంధిత సమస్యలు ఉన్న వారు 108 మంది,లి దృష్టి లోపాలు ఉన్న వారు 159 మంది,లి శ్రవణ సంబంధిత సమస్యలు ఉన్న వారు 14 మందివిద్యార్థులుగా గుర్తించడం జరిగింది. గుర్తించబడిన పిల్లలందరికీ అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు మరియు పునరావాస సేవలు అందించేందుకు అనంతపురము ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని జిల్లా ప్రారంభ జోక్యం కేంద్రం(డిఈఐసి), బయటి రోగుల విభాగం సంఖ్య 99 కు రిఫర్ చేయడం జరిగింది. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ఆర్‌డీటీ డైరెక్టర్ కె.ఎం. రఫీక్ మరియు మెడికో సామాజిక కార్యకర్త చరితా ఫెర్రర్ ఆధ్వర్యంలో పూర్తి మద్దతు లభించి, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఈ.బి. దేవి ఆధ్వర్యంలో,ఆర్‌బీఎస్‌కే ఇన్‌చార్జ్ కార్యక్రమ అధికారి డాక్టర్ విష్ణుమూర్తి పర్యవేక్షణలో సమర్థవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రారంభ జోక్యం




కేంద్రం బృందానికి చెందిన మేనేజర్ రజిత, క్లినికల్ మనోవైద్య నిపుణుడు సుందరరావు,దంత వైద్యురాలు ముత్యాలమ్మ ,శ్రవణ నిపుణురాలు గీత,దృష్టి పరీక్ష నిపుణుడు జ్ఞాన ప్రసన్న,నర్సు సిబ్బంది దివ్య,మెడికో సామాజిక కార్యకర్త రాజేశ్వరితదితరులు తమ విలువైన సేవలందించారు.అలాగే ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడేందుకు పంగల్ రోడ్డులోని ఆర్‌డీటీ పాఠశాల ప్రధానాచార్యులు పి.సి. యెర్రిస్వామి,క్యాంపస్ సమన్వయకర్త హెచ్. హనుమంతు,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. నరేంద్ర,మరియు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ పూర్తి సహకారం అందించి, పిల్లల ఆరోగ్య పరీక్షల ప్రక్రియను సజావుగా పూర్తిచేయడంలో కీలక పాత్ర పోషించారు.ప్రత్యేక అవసరాలున్న పిల్లలను తొలిదశలోనే గుర్తించి, వారికి తగిన వైద్య చికిత్సలు మరియు పునరావాస సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పిల్లల ఆరోగ్య పరిరక్షణ దిశగా ఒక ప్రశంసనీయమైన చర్యగా నిలిచింది. 4 డిస్ ఐడెంటిఫై అయినా పిల్లల అందరిని గవర్నమెంట్ చైల్డ్ ట్రాన్స్పోర్ట్ వెహికల్ ద్వారా డిఈఐసి లో ఉచితంగా ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగసముద్రంలో 'స్వామిత్వ' పనుల పరిశీలన



**ధర్మవరం ఆర్డీఓ చెన్నేకొత్తపల్లి (మేజర్ న్యూస్)**: మండల పరిధిలోని నాగసముద్రం గ్రామంలో అమలవుతున్న స్వామిత్వ కార్యక్రమాన్ని ధర్మవరం ఆర్డీఓ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న సర్వే పనితీరును సమీక్షించి, గ్రామస్తులతో ముఖాముఖి చర్చించారు. ఖచ్చితత్వమే లక్ష్యంసర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని ఆర్డీఓ మహేష్ అధికారులను ఆదేశించారు. వెక్టరైజేషన్ డేటాతో భౌతిక విస్తీర్ణాన్ని క్రాస్ వెరిఫికేషన్ చేసి ఖచ్చితత్వాన్ని నిర్ధారించారు. సర్వేలో ఏవైనా వ్యత్యాసాలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించి, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. స్వామిత్వ పథకం ద్వారా చేకూరే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు.అంగన్‌వాడీ, హెల్త్ సెంటర్ల తనిఖీ:అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్‌ను ఆర్డీఓ సందర్శించారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు.మహిళలు, చిన్నారులకు అందుతున్న సేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, చిన్నపాటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.డి.ఓ, చెన్నేకొత్తపల్లి తహశీల్దార్, ఎంపీడీఓ, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, సర్వేయర్లు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్

## అవార్డు రావడం తెలుగు ప్రజలకు గర్వకారణం

### చినగాని నరసింహా యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనాదక్షతకు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి చేస్తున్న కృషికి ఫలితంగా ప్రముఖ ఎకనామిక్స్ టైమ్స్ దినపత్రిక బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్గా గుర్తించడం తెలుగు ప్రజలకు గర్వకారణమని తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నగాని నరసింహ యాదవ్ తెలిపారు. గత పాలకుల వారణా విధానాల కారణంగా అన్నిరంగాలలో వెనుకబడి, అపకీర్తి పొందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దేశంలోని ప్రథమ స్థానంలో ఉంచడానికి చంద్ర బాబు చేపట్టిన ప్రణాళికలు, అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలను ద్వారా ప్రపంచ స్థాయిలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, అధిపతులు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి బారులు తీరడం జరిగిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ఐటీ, పారిశ్రామికరంగాల ఏర్పాటుకు ప్రభుత్వం అమలుచేస్తున్న విధానాలను గుర్తించిన ఎకనామిక్స్ టైమ్స్ ప్రతిష్ఠాత్మక బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రకటించడం తెలుగు ప్రజలకు గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు.

### ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ

## పోలియో చుక్కలు వేయించాలి

**అనంతపురం, మేజర్ న్యూస్**: 21 ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఈ బి దేవి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 21 ఆదివారం నిర్వహించబోయేటువంటి పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కోసం చేయవలసిన కార్యక్రమాలను వివరించి తగు సూచనలను ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రస్తుతం పోలియో కేసులు మన దేశంలో లేనప్పటికీ కొన్ని దేశాల్లో పోలియో కేసులు ఉండటం వల్ల ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దేశవ్యాప్తంగా పోలియో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో భాగంగా ఐదు సంవత్సరంలోపు వయసు గల పిల్లలందరికి ఇప్పటికే గుర్తించిన ప్రకారం నూరు శాతం పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, గుర్తించిన పోలియో చుక్కల కేంద్రానికి సరిపడా వ్యాక్సిన్ ని సరఫరా చేయడానికి తగిన వ్యాక్సిన్ క్యారియర్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, ఇన్వర్టర్స్ ని కూడా ఏర్పాటు చేసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో వ్యాక్సిన్ పాడు కాకుండా పూర్తిస్థాయిలో గోల్డ్



చైన్ మెయింటైన్ చేయాలని ఆదేశించారు. మొదటి రోజు ఆదివారం నాడు గుర్తించిన పల్స్ పోలియో కేంద్రం నందు పోలియో చుక్కలు వేసి తదుపరి రెండు రోజులు పాటు ప్రతి ఇంటిని సందర్శించి వేసుకుని పిల్లలను గుర్తించి వారికి వ్యాక్సిన్ వేసి నూరు శాతం పూర్తిచేయాలని కోరారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో నియోజక వర్గ స్థాయిలోనూ, అలాగే మండల స్థాయిలోనూ అనుబంధ శాఖలు ఐసిడిఎస్, మండల రెవెన్యూ ఎంపీడీవోస్ అలాగే స్వచ్ఛంద సంస్థలతో మొదలగు శాఖలతో సమన్వయం చేసుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, డాక్టర్ జయలక్ష్మి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.



## అంబికాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్:-** అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కు హిందూపురం టిడిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మంగేష్, రాఘవేంద్ర, చంద్ర , జనసేన నిమ్మకాయల రాము లు ఆయనకు సత్కరించి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వీరితోపాటు లేపాక్షి మండల నాయకులు టూరిజం రాష్ట్ర డైరెక్టర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ లు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో ఉండి ప్రజాసేవకు ఎంత కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గల్లి నుండి ఢిల్లీ దాకా ఎదిగిన స్థానిక నాయకుల్లో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## అందుబాటులో ఉండని వైద్యులు

**తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు**
**పర్యవేక్షించని ఉన్నతాధికారులు**
**చోద్యం చూస్తున్న వైనంపై విమర్శలు**
**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి**

**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 19:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వహించాల్సిన వైద్య బృందం విధులను నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో అత్యంత దారుణమైన పరిస్థితి పై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో విధులు నిర్వహించాల్సిన వైద్యులు కనీసం సమయపాలనను పాటించకుండా ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. వీటికి సంబంధించి ఆయా పరిధిలో ఉన్న వైద్య బృందం కనీస పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. తప్పనిసరిగా సమయపాలనను పాటించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ఇంగిత జ్ఞానాన్ని పూర్తిగా



మరిచిపోయారంటూ విమర్శిస్తున్నారు. అత్యవసర వైద్య విభాగంలో నెలకొని ఉన్న అత్యంత దారుణమైన పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తున్నడంతో వారి వ్యవహారం రోజురోజుకు మితిమీరి పోతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

### పర్యవేక్షించేవారు కరువయ్యారు.....

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో పదుల సంఖ్యలో ఉన్నతాధికారులు ఉన్న వారు ఏ రోజు కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలను కనీసం పర్యవేక్షించడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో స్థానికంగా ఉంటూ పర్యవేక్షించాల్సిన అధికారులు సాయంత్రం పడితే చాలు ఇళ్ళకు చేరుకొని సేద తీరుతున్నారు. దీంతోపాటుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని తమ చాంబర్లను లక్షలు వెచ్చించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకున్న సదరు అధికార యంత్రాంగం పర్యవేక్షించాల్సిన వ్యవహారంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తమ మొద్దు నిద్రను వీడి ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారంపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**- పాల్గొన్న ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** నగరంలోని అరవిందనగర్ లోని సియస్ఐ హెూళి ట్రినిటీ చర్చిలో శుక్రవారం రాత్రి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు (తేనేటి విందు క్రిస్మస్ వేడుకలు) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, సిఎస్ఐ చర్చ్ పాస్టర్ సుధాకర్ బాబు, ఆర్యకటిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ హరి కృష్ణారావు, అ,నంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, రజక కార్పొరేషన్ డైరక్టర్ పరమేశ్వర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, నాయి బ్రాహ్మణ పెడరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహ మూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ బల్లా పల్లవి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, క్రిస్టియన్ కార్పొరేషన్ అధికారి మధుసూదన్, బిషప్ శామ్యూల్ శ్రీనివాస్, జాన్సన్, కృపాదాస్, మాజీ నగర పాలక సంస్థ మేయర్ ఎం.స్వరూప్, గుత్తి బిషప్ వాసు, తదితర బిషప్ లు, పాస్టర్లు, క్రిస్టియన్లు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సియస్ఐ హెూళి ట్రినిటీ చర్చి పాస్టర్ కృపాదాస్ బైబిల్ పఠనం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ముందుగానే నిర్వహించడం




పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి సిఎం ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతోందన్నారు. సమాజంలో అందరూ ఉత్తమమైన వారిగా మారాలని, సాటి మనిషిని ప్రేమించాలని, ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలన్నారు. ప్రభుత్వం క్రిస్టియన్ల జెరూసలేం యాత్రకు సహకారం అందిస్తున్నారని, వారికి క్రిస్మస్ కానుకలు అందిస్తున్నారని, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మాట్లాడుతూ.. క్రిస్టియన్లకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ యార్డు చైర్మన్, తదితరులు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారికంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎంపీ, అసిస్టెంట్ కలెక్టర్, తదితరులు క్రిస్మస్ కేక్ ని కట్ చేశారు. తదనంతరం పాస్టర్లు ప్రార్థనలు చేశారు.